PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 12 | విజయవాడ, శనివారం 12 ఆగస్టు 2023 | 8+8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 12 August 2023 | Rs

నేడు, రేపు ఐలు రాష్ట్ర మహాసభ

- హాజరుకానున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

లోపలి పేజీలో..

ఫైనల్‌కు భారత హాకీజట్టు

- నేడు టైటిల్‌కై మలేషియాతో ఢీ
- ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

లోపలి పేజీల్లో..



నాలుగో విడత సున్నా వడ్డీ నిధులను విడుదల చేసేందుకు బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి జగన్

రెచ్చగొడుతున్నారు

- ప్రతిపక్షాలపై సిఎం జగన్ అసహనం
- సున్నా వడ్డీ నిధులు విడుదల

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పుంగనూరు ఘటన చాలా బాధాకరమని, ప్రజలను రెచ్చగొట్టేందుకు విపక్షాలు ప్రత్నిస్తున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో డ్వాక్రా మహిళలకు నాలుగో విడత సున్నా వడ్డీ నిధులను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలయోగి స్టేడియంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'అంగళ్లులో చంద్రబాబు స్వయంగా కార్యకర్తలను రెచ్చగొట్టారు. పుంగనూరులో అనుమతిలేని రూట్లో వెళ్లేందుకు యత్నించారు. ఆ రూట్లో వెళ్లొద్దని చెప్పినా వినలేదు. చంద్రబాబు 47 మంది పోలీసులకు గాయాలయ్యేలా చేశారు. ఆయన కారణంగా ఓ పోలీసుకు కన్నుపోయింది. శవ రాజకీయాలకు సైతం చంద్రబాబు వెనుకాడడం లేదు. ఇలాంటి నేతలకు ఎందుకు రక్షణ ఇవ్వాలని అని అనిపిస్తోంది. వలంటీర్లు ఎవరో కాదు... మీ చుట్టుపక్కల ఇళ్ల నుంచి వచ్చిన వారే. వాళ్లను కూడా వదలకుండా దారుణంగా మాట్లాడారు' అని పేర్కొన్నారు. 2014-19 మధ్య డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి అమలు చేయకుండా డ్వాక్రా మహిళలను నడిరోడ్డు మీద నిలబెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.14 వేల కోట్లకుపైగా బకాయిలను వైసిపి ప్రభుత్వం వచ్చాక చెల్లించామన్నారు. 2016లో సున్న వడ్డీ పథకాన్ని చంద్రబాబు రద్దు చేశారని, ఆయన చేసిన మోసానికి ఎ, బి గ్రేడ్ సంఘాలన్నీ సి, డి గ్రేడ్‌లకు దిగజారాయని పేర్కొన్నారు. మహిళలు కుటుంబ సారథులుగా, ఇంటి దీపాలుగా పూర్తి బాధ్యత వహిస్తూ ప్రగతిపథంలో నడవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకంలో భాగంగా రూ.1353.76 కోట్లను జమేశామన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన నాలుగు విడతల్లో రూ.4969.05 కోట్ల మేర అందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు, సంక్షేమ పథకాల లబ్ధిని మహిళల పేరునే అందిస్తూ మహిళా సాధికారత దిశగా ముందడుగు వేస్తున్నామన్నారు. అక్కా, చెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వులు, జీవితాల్లో వెలుగులు నింపేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పినిపే విశ్వరూప్, జోగి రమేష్, ఎంపిలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చింతా అనురాధ, పిల్లి సుభాష్ చంద్రబోస్, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కలెక్టర్ హిమాన్షు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

క్రిమినల్ న్యాయ చట్టాల స్థానే

మూడు కొత్త కోడ్‌లు

- ఐపిసి స్థానే భారతీయ న్యాయసంహిత
- రాజద్రోహ చట్టం రద్దు పేరుకే
- మరిన్ని కోరలతో కొత్త చట్టం
- వర్షాకాల సమావేశాల చివరి రోజున ప్రవేశపెట్టిన అమిత్‌షా

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వం మూడు వివాదాస్పద కొత్త క్రిమినల్ బిల్లులను శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. నేర న్యాయ వ్యవస్థను సంస్కరించే క్రమంలో మూడు కొత్త బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వం దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటించారు. వాస్తవానికి పేరులో రాజద్రోహం అన్న పదాన్ని తొలగించారే తప్ప అందులోని నిబంధనలకు మరిన్ని కోరలు తొడిగి మరింత క్రూరంగా మార్చారు.

బిల్లులు ప్రవేశపెడుతున్న అమిత్‌షా

ప్రతిపక్షాలు సభలో లేని సమయంలో కీలకమైన బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లులలో పూర్తిగా ఇంగ్లీష్‌ను నిర్మూలించారు. కేవలం హిందీ పేర్లతోనే బిల్లులను తీసుకొచ్చారు. ఐపిసి స్థానంలో బిఎన్ఎస్, సిఆర్‌పిసి స్థానంలో బిఎన్ఎస్ఎస్, ఐఈఎ స్థానంలో బిఎస్ అని హిందీ పేర్లనే తీసుకొచ్చారు.

రాజద్రోహంపై అనేక విమర్శలు వచ్చినందున ఆ పేరును తొలగించినట్లుగా ఉంది. మూడు కొత్త బిల్లుల్లో భారతీయ శిక్షాస్మృతి,-1860 స్థానే భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్1898 స్థానే భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్లు- 2023 , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 స్థానే భారతీయ సాక్ష్యాధారాల బిల్లు, 2023 ను తీసుకొచ్చారు. "ఈ బ్రిటీష్ చట్టాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడానికి మరియు రక్షించడానికి రూపొందించబడ్డాయి వాటి లక్ష్యం శిక్షించడం న్యాయం చేయడం కాదు. మేము తీసుకువస్తున్న మూడు కొత్త చట్టాల స్ఫూర్తి శిక్షించడమే కాకుండా ప్రతి పౌరుడికి న్యాయం చేయడంతోపాటు మరిన్ని నేరాలు జరగకుండా ఉండేందుకు ఉద్దేశించినది" అని కేంద్ర హెూం మంత్రి సెలవిచ్చారు.

మూడు కొత్త బిల్లులను క్లుప్తంగా ప్రవేశపెట్టిన అమిత్‌షా, వాటిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపుతామని, ఆ తర్వాత పార్లమెంటుకు అందజేస్తామని చెప్పారు.ప్రతిపాదిత చట్టంలో మూక దాడులు, పెళ్లి చేసుకోవడం లేదా మోసం చేయడ ద్వారా స్త్రీతో లైంగిక సంబంధాలు కలిగి ఉండటం వంటి వాటిని నేరంగా పరిగణించడం ద్వారా ముఖ్యమైన మార్పులను తీసుకొచ్చింది. ఇది లైంగిక నేరాల బాధితుల వాంగ్మూలాలను మిగతా 7లో

ఉభయ సభల్లో 21 బిల్లులు ఆమోదం

- ముగిసిన సమావేశాలు 7

'చలో అడ్మిన్ బిల్డింగ్' విజయవంతం

- కాంట్రాక్టు కార్మికులకు పది రోజుల్లో న్యాయం చేస్తామన్న యాజమాన్యం

దళిత ఎజెండాపై జాతీయ సదస్సు

- హైదరాబాద్ వేదికగా 26, 27 తేదీల్లో భేటీ

లోపలి పేజీలో..

మణిపూర్ మండుతుంటే..

ప్రధాని జోకులా?

రెండు గంటల ప్రసంగంలో మణిపూర్ గురించి కేవలం రెండు నిమిషాలేనా?

విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నెలల తరబడి మణిపూర్ మండుతుంటే ఈ అంశంపై చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హెూదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఎఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మణిపూర్‌లో భరత మాతను ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాలే హత్య చేశారన్న తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. "పార్లమెంటులో ప్రధానమంత్రి 2.13 గంటల సేపు ఇచ్చిన సమాధానంలో మణిపూర్‌పై రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసిరారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో

నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్లార్చే ప్రయత్నం చేయలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బిజెపి తనను విమర్శించిందని అన్నారు.

మొదటిసారిగా, భరత మాత అనే పదాన్ని పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది దేశాన్ని అవమానించడమే. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భరత మాత మణిపూర్‌లో హత్యకు గురైంది, ఇది వాస్తవం" అని రాహుల్ గాంధీ అన్నారు.

తాను గత 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్‌లో చూసిన వాటిని ఎక్కడా చూడలేదన్నారు. మెయితీ ప్రాంతానికి మేము వెళ్లినప్పుడు, మా భద్రతావలయంలో కుకీ తెగకు చెందినవారు ఎవరూ లేకుండా చూడాలని చెప్పారని, కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ నాయకుడు చెప్పారు. మణిపూర్‌ను కుకీ, మెయితీగా విభజించారు. మణిపూర్ ఓ రాష్ట్రంగా ఉనికిలో లేదు. ఇదే తాను పార్లమెంట్‌లో చెప్పానని రాహుల్ అన్నారు. మీడియాను వారు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారు. రాజ్యసభ, లోక్‌సభ టివిని కూడా వారే నియంత్రిస్తున్నారని అన్నారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని రాహుల్ చెప్పారు.

నెల్లూరు బాలాజీనగర్‌లో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

టిడ్కో ఇళ్ల రుణాలు రద్దు చేయాలి

- అవిశ్వాసంపై బిజెపికి ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలకు వైసిపి సమాధానం చెప్పాలి
- సిపిఎం ప్రజాపోరుయాత్రలో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

టిడ్కో లబ్ధిదారుల రుణాలు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు పంపిణీ చేయడంలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నెల్లూరు నగరంలో శనివారం జరిగిన ప్రజాపోరుయాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం నగదు వసూలు చేసిందని, బ్యాంకుల నుంచి లబ్ధిదారులు రుణాలు తీసుకున్నారని తెలిపారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇళ్ల పంపిణీ జరగలేదన్నారు. బ్యాంకు రుణాలు, అప్పులకు వడ్డీ కట్టలేని పరిస్థితుల్లో వారు ఉన్నారని తెలిపారు. ఈ దృష్ట్యా టిడ్కో ఇళ్ల కోసం తీసుకున్న రుణాలను ప్రభుత్వం రద్దు చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని, మిగతా 2లో

కొండ కోనల నుంచి ఢిల్లీ దాకా...

- జాతీయ సమస్యగా రూపుదిద్దుకున్న 'పోలవరం'
- వెలుగులోకి నిర్వాసితుల గోస
- రాజకీయ ఎజెండా చేసిన సిపిఎం

తీవ్ర ఉద్రిక్తతల నడుమ పవన్ రుషికొండ పర్యటన

రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలపై పంజాబ్ - హర్యానా హైకోర్టు స్టే

3

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY
KHIT
NH-16, 10th Km, Behind Kallam Textiles Ltd., Chowdavaram, GUNTUR.
AUTONOMOUS
Sri. Kallam Haranadhareddy, B.A., B.L.
Founder Chairman - Kallam Group

527+ offers in the A/Y - 2022-2023
30 COMPANIES
Rs. 32 Lakhs worth of Merit Scholarships every Year
OUR TOP RECRUITERS
meil 2.1 LPA 41 Offers
SUTHERLAND 2.5 LPA 33 Offers
Spiders 3.6 LPA 10 Offers
elitronics 5.3 LPA 3 Offers
ICICI Bank 3.5 LPA 13 Offers
KodNest 5.6 LPA 7 Offers
CONCENTRIX 2.4 LPA 117 Offers
ThermoFisher SCIENTIFIC 8 LPA 1 Offers
IntelliPaat 4.2 LPA 1 Offers
re 5.5 LPA 1 Offers
MUVRO 2.48 LPA 38 Offers
TOLLPLUS 4 LPA 2 Offers
TCS 7.2 LPA 1 Offers
Futurense 12.5 LPA 1 Offers
aarvee associates 4.2 LPA 2 Offers
sts 2.56 LPA 95 Offers
XL TECH Shivam Technologies opc Ltd. 2.4 LPA 36 Offers
BBM 3 LPA 15 Offers
IntelliPaat 3.6 LPA 10 Offers
MERKLE 4 LPA 1 Offers
PRATHIRAJ 2.8 LPA 24 Offers
spsoft 3 LPA 5 Offers
TAP ACADEMY 12 Offers
ALLSEC 2.4 LPA 20 Offers
FACE Prep 3.06 LPA 4 Offers
MOLD-TEK Technologies Limited 2.4 LPA 2 Offers
AMP 3.23 LPA 1 Offers
Aptroid 5 LPA 1 Offers
TCS 3.26 LPA 85* Offers
2.5 LPA
KALYANI ADS
Courses Offered : B.Tech | M.Tech | MCA | MBA | Diploma
E-mail : kaesguntur@gmail.com
www.khitguntur.ac.in
COUNSELLING CODE : EAPCET / PGECET / ICET / ECET & POLYCET
KHIT
City Office : H.No. 4-20-9, 2nd Lane, Opp. KLP Public School, JKC Nagar, Gujjanagundla Center, Guntur-6. © 2272345, 9985520795.

పుంగనూరు, తంబళ్లపల్లె బాధిత కుటుంబాలను ఓదార్చిన చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగళ్లు, పుంగనూరు ఘర్షణల్లో అరెస్టయిన టిడిపి కార్యకర్తల కుటుంబసభ్యులను చంద్రబాబు శుక్రవారం ఓదార్చారు. ఫోన్ ద్వారా వారిని పలకరించిన ఆయన పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని, తప్పుడు కేసులు కోర్టులో నిలబడవని, న్యాయ పోరాటం ద్వారా అందరినీ విడుదల చేయిస్తానని చంద్రబాబు వారికి ధైర్యం చెప్పారు. కార్యకర్తల అక్రమ అరెస్టులు తనను ఎంతో బాధించాయని, న్యాయపోరాటం ద్వారా వారందరినీ సాధ్యమైనంత త్వరగా బయటకు తీసుకొస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. అక్రమ కేసులతో వందల కుటుంబాల క్షోభకు కారణమైన ప్రతి ఒక్కరూ భవిష్యత్‌లో మూల్యం చెల్లిస్తారని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

బెయిల్ మంజూరుచేయండి

- హైకోర్టులో వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి పిటిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. గతంలో వారు దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను జూన్ 9న సిబిఐ కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ దాదాపు పూర్తికావచ్చిందనీ, బెయిల్ మంజూరు చేయాల్సిందిగా వారు కోర్టును అభ్యర్థించారు. భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ సిబిఐకి హైకోర్టు నోటీసులు ఇచ్చింది.కాగా, వివేకా హత్య కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ కల్లం పిటిషన్‌కు అర్హత లేదన్న రిజిస్ట్రీ అభ్యంతరంపై తెలంగాణ హైకోర్టు శుక్రవారం విచారణ జరిగింది. తన వాంగ్మూలాన్ని తప్పుగా నమోదు చేశారని అజేయ కల్లం పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై నిర్ణయాన్ని హైకోర్టు వాయిదా వేసింది.

వంశధార ట్రిబ్యునల్ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బ్యారేజీ నిర్మాణ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉపశమనం కలిగేలా వంశధార ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చిందంటూ ఒరిస్సా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం పిటిషన్ విచారణ చేపట్టింది. వాదనలు వినేందుకు ఎక్కువ సమయం పట్టేలా ఉన్నందున విచారణ వాయిదా వేస్తామని ధర్మాసనం పేర్కొనగా, అందుకు రెండు రాష్ట్రాల తరపు న్యాయవాదులు అంగీకరించారు. దీంతో తదుపరి విచారణను నవంబర్ ఏడో తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

'చలో అడ్మిన్ బిల్డింగ్' విజయవంతం

- కాంట్రాక్టు కార్మికులకు పది రోజుల్లో న్యాయం చేస్తామన్న యాజమాన్యం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

తమ సమస్యలను పరిష్కరించాలంటూ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం తలపెట్టిన చలో అడ్మిన్ బిల్డింగ్ కార్యక్రమం విజయవంతమైంది. వేలాది మంది కార్మికులు ఒక్కసారిగా తరలివచ్చి సమస్యలపై పెద్దపెట్టున నినదిస్తూ స్టీల్ అడ్మిన్ బిల్డింగ్‌ను ముట్టడించారు. తమ డిమాండ్లను నెరవేర్చేవరకూ కదిలేది లేదని భీష్మించి అక్కడే కూర్చోవడంతో ఉక్కు యాజమాన్యం దిగిరాకతప్పలేదు. స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. కోక్ ఓవెన్ విభాగం నుంచి ర్యాలీగా బయలుదేరి అడ్మిన్ బిల్డింగ్ ముట్టడికి వారంతా ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవాలని చూసినా వారిని తోసుకుంటూ కార్మికులు ముందుకుసాగారు. అనంతరం అడ్మిన్ బిల్డింగ్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు.

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్‌ను ముట్టడించేందుకు వేలాదిగా తరలివెళ్తున్న కాంట్రాక్టు కార్మికులు

ఫలించిన చర్చలు

కార్మికుల ఆందోళన నేపథ్యంలో అఖిలపక్ష కార్మిక సంఘాలకూ, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికీ మధ్య చర్చలు జరిగాయి. స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులకు నిలిపివేసిన రూ.2400లు కాంట్రాక్టర్లు చెల్లించకపోతే యాజమాన్యమే నేరుగా పది రోజుల్లో చెల్లిస్తుందని ఉక్కు అధికారులు హామీ ఇచ్చారు. బోనస్, నోటీస్ పే, ఇఎస్ఐ సౌకర్యాలపై కార్మిక సంఘాలతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో జరిగిన చర్చల్లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులుగా స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, ఇతర సంఘాల నాయకులు జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ, మంత్రి రవి, శ్రీనివాస్, గణపతిరెడ్డి, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు జైలు, జరిమానా

- కోర్టు ధిక్కార కేసులో హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు హైకోర్టు నెలరోజుల సాధారణ జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించింది. కోర్టు ఉత్వర్తులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని పేర్కొంటూ సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, ఎపి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఎపిఎస్‌ఒడబ్ల్యుఆర్ఐఎస్) కార్యదర్శి ఆర్.పవనమూర్తికి ఈ శిక్ష విధించింది. ఈనెల 16లోపు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ముందు లొంగిపోవాలని అధికారులను ఆదేశిస్తూ జస్టిస్ కుంభజడల మన్మథరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) అమల్లోకి రావడానికి ముందు నుంచే తాము కాంట్రాక్ట్ ఉద్యోగులుగా సేవలు అందిస్తున్నామని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించిన నేపథ్యంలో తమకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేసేలా అధికారులను ఆదేశించాలని ఎపిఎస్‌డబ్ల్యుఆర్ ఇఐఎస్ పరిధిలోని పలు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు అనుగుణంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు అమలు చేయలేదని పిటిషనర్లు వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో పై తీర్పును వెలువరించారు.

కేసు వేస్తే కౌలు చెల్లింపు

- రాజధానిలో సిఆర్‌డిఏ విచిత్ర వైఖరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో భూ సమీకరణ పథకంలో భూములిచ్చిన రైతులకు కౌలు చెల్లింపు విషయంలో సిఆర్‌డిఏ అధికారులు విచిత్ర వైఖరి అనుసరిస్తున్నారు. తమకు చట్ట ప్రకారం ప్రభుత్వం చెల్లించాల్సిన కౌలు చెల్లించాలని కోర్టుల్లో కేసులు వేస్తేనే చెల్లింపులు చేస్తున్నారు. అయితే ప్రతి ఏటా ఇలా కేసులు వేయడం బిల్లులు పొందడం తమకు ఆర్థికంగా నష్టమని, చట్ట ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

రాజధానిలో సుమారు 28 వేల ఏడు వందల 11 మంది రైతులకు ఈ ఏడాది సుమారు రూ.240 కోట్ల వరకూ కౌలు ఇవ్వాల్సి ఉంది. వాస్తవంగా ప్రతి ఏటా మే నెలలో ఈ కౌలు వేసే విధంగా అప్పట్లో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కౌలును కూడా ప్రతి ఏడాది జరీబులో ఎకరాకు రూ.5 వేలు, మెట్టలో రూ.3 వేలు పెంచే విధంగా నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం ప్రతిఏటా కౌలు పెరుగుతూ వస్తోంది. అయితే, ప్రభుత్వం నుండి మాత్రం కౌలు చెల్లింపు సక్రమంగా ఉండటం లేదు. . దీనిపై 2020లో రైతులు కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు వేసిన వెంటనే ప్రభుత్వం హుటాహుటిన కౌలు చెల్లించింది. అప్పటి నుండి ప్రతి ఏటా రైతులు సిఆర్‌డిఎకు వచ్చి తమకు సమయానికి కౌలు చెల్లించాలని వినతిపత్రాలు ఇస్తున్నా, అధికారులు రకరకాల కారణాలు చెప్పి కాలయాపన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2021లోను పలువురు రైతులు కోర్టుకు వెళ్లారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కౌలు చెల్లించకపోగా, నిధులు లేవని చెప్పడంలో రైతులు మరలా కోర్టును ఆశ్రయించారు. రైతులు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో తమకు వెంటనే కౌలు చెల్లింపులకు సరిపోను నిధులు మంజూరు చేయాలని సిఆర్‌డిఏ కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు.

ఈ క్రమంలో కేసు విచారణకు వస్తున్న నేపథ్యంలో పిటీషనర్లలో కొంతమందికి డబ్బులు జమచేశారు. దీనిపై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రతి ఏటా ఇదే పద్ధతి అనుసరిస్తూ రైతులను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని మండిపడుతున్నారు. గతంలో కేసు వేసిన సమయంలో రైతులకు నిర్ణీత సమయంలో కౌలు చెల్లిస్తామని కోర్టుకు తెలిపారని, అయినా దాన్ని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రంథాలయాల స్వాధీనానికి కేంద్రం కుట్ర

- మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న గ్రంథాలయాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సభలో ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న గ్రంథాలయాలను కేంద్ర అజమాయిషీలోకి మార్పు చేయడానికి అంగీకరిస్తూ, తీర్మానాలు చేయాలని ఆదేశించగా.. బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కేంద్రానికి సహకరిస్తున్న ఎపి వంటి రాష్ట్రాలు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నాయని విమర్శించారు. మూఢ విశ్వాసాలను పుస్తకాల్లో నింపడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, వాటిని పుస్తకాలలో ప్రచురించి గ్రంథాలయాల ద్వారా వ్యాప్తి చేయడం అనే కుట్ర అందులో దాగి ఉందని తెలిపారు.

గ్రంథాలయాల స్థానిక హోదాను యథాప్రకారం కొనసాగించాలని, గ్రంథాలయ ఉద్యోగులకు 010 పద్దు ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయాలను జగన్, చంద్రబాబు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో స్టేట్ లైబ్రరీ ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. విశాఖలోని జిల్లా గ్రంథాలయ సంస్థ స్థల పరిరక్షణ కోసం జరిగిన పోరాటాన్ని గుర్తు చేశారు. నేడు ఆ స్థలంలో సిఐఎస్ఎఫ్ పారా మిలటరీ దళాల కేంద్రం నడుస్తోందని తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలను అక్కడ నుంచి పంపించి ఆ స్థలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ భవనాన్ని నిర్మించాలని కోరారు. గతంలో ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుట్ర పన్నారని, ఇప్పుడు అదే స్థలాన్ని వైసిపి నేత వైవి.సుబ్బారెడ్డి కబ్జా చేసేందుకు చూస్తున్నారని విమర్శించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్షులు కె.త్రిమూర్తులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు, గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిడి.ప్రసాదరావు, పౌర గ్రంథాలయాల సేవా సమితి అధ్యక్షులు బిఎల్.నారాయణ, వివి.రమణ, కె.అప్పారావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

నేడు, రేపు ఐలు రాష్ట్ర మహాసభ

- హాజరుకానున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 12వ రాష్ట్ర మహాసభ ఈ నెల 12, 13 తేదీల్లో గుంటూరులోని శుభం కన్వెన్షన్‌లో జరగనుంది. మొదటిరోజు ప్రారంభ సభకు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానంద్, ఎమ్మెల్సీ, మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్ కెఎస్.లక్ష్మణరావు, ఐలు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుంకర రాజేంద్రప్రసాద్, నర్రా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్‌కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, ఐలు జాతీయ కార్యదర్శి పి.వి.సురేంద్రనాద్, ఐలు తెలంగాణ అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కేరళ రాష్ట్ర ఐలు ప్రధాన కార్యదర్శి సి.పి.ప్రమోద్, ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.కె.సురేష్ పాల్గొంటారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 600 మంది ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర నుండి న్యాయవాదులు హాజరు కానున్నారు. గత కార్యక్రమాలపై సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకోనున్నారు. రెండో రోజు 'ప్రజాస్వామ్యం పరిరక్షణ- రాజ్యాంగ పరిరక్షణ' అంశంపై జరిగే సెమినార్‌లో ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ ప్రధాన వక్తగా హాజరుకానున్నారు. గుంటూరు జెసి న్యాయ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.సుధాకర్‌బాబు, మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు సెమినార్‌లో పాల్గొంటారు. వివిధ సమస్యలపై ప్రతినిధులు చర్చించి, తీర్మానాలు ఆమోదించనున్నారు. నూతన కమిటీని ఎన్నుకోనున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్

సామాన్యులకు వైద్యవిద్య దూరం

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-మంగళగిరి (గుంటూరు జిల్లా)

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 107, 108 జిఒలతో కొత్త మెడికల్ సీట్లు సామాన్యులకు దూరమవుతాయని, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ అన్నారు. ఈ జిఒలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి సీకే జూనియర్ కళాశాల ఆడిటోరియంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ అధ్యక్షత వహించారు. సదస్సులో డాక్టర్ కెవిఎస్‌సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. వైద్యాన్ని వ్యాపారమయం చేశారని విమర్శించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు మెడికల్ కాలేజీల్లో 750 సీట్లు వచ్చాయని తెలిపారు. పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అనుకూలంగానూ బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ గుంటూరు జిల్లా కన్వీనర్ కె కృష్ణకాంత్ మాట్లాడుతూ.. ఎల్‌కెజి నుండి పిజి వరకు విద్యను ఉచితంగా అందించాలని కోరారు. నిర్మల జూనియర్ కాలేజీ డైరెక్టర్ వివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానం వల్ల పేదలకు వైద్య విద్య అందనంత దూరంగా ఉందన్నారు. దీనిపై విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళనను తీవ్రతరం చేయాలని కోరారు. సదస్సులో డివైఎఫ్ఐ మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఎస్ గణేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పిమున్నా, పట్టణ అధ్యక్షులు ఎస్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య అంగడి సరుకా?

- 107,108 జిఒల రద్దుకు పిడిఎస్‌యు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉన్నత వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత్వం అంగడిలో సరుకుగా మార్చి వ్యాపారం చేస్తోందని పిడిఎస్‌యు నాయకులు విమర్శించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 107, 108 జిఓలను రద్దు చేయాలని కోరుతూ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, యు.గనిరాజు, ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే 107, 108 జిఓలను తక్షణమే రద్దు చేయాలన్నారు. పిజి మెడికల్, డెంటల్ కళాశాలల్లో పెంచిన 15 శాతం ఫీజులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఇప్పటివరకూ వంద శాతం సీట్లను కన్వీనర్ కోటా కిందే భర్తీ చేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సునీల్, నాయకులు వైష్ణవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాలకు ఎకరా భూమి

- గెజిట్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల పరిధిలో శ్మశాన వాటికల కోసం ఒక్కో గ్రామంలో ఒక ఎకరా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ నెంబరు 929ని విడుదల చేసింది. ఇదే అంశానికి సంబంధించి గత నెల 25న జిఒఎంఎస్ నెంబరు 349ని ప్రభుత్వం విడుదల చేసింది. ఆయా భూముల విలువతో సంబంధం లేకుండా ఎకరా భూమిని కేటాయించే అధికారం కలెక్టర్లకు ప్రభుత్వం అప్పజెప్పింది. అవసరమైతే ప్రైవేటు భూమిని కొనుగోలు చేయాలని కూడా అందులో పేర్కొంది.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

తనఖా పెట్టిన రైతుల బంగారం మాయం

- సిజిజిబిలో అప్రైజర్ అవినీతి

ప్రజాశక్తి - క్రోసూరు (పల్నాడు జిల్లా)

బ్యాంకులో తాము తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు కనిపించడం లేదని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరులోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు (సిజిజిబి) ఎదుట ఖాతాదారులు, రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. వ్యవసాయ అవసరాల కోసం పది గ్రామాల రైతులు బంగారాన్ని తనఖా పెట్టి రుణాలు పొందారు. రుణాలను తిరిగి చెల్లించగా తమ ఆభరణాలు మాత్రం ఇవ్వడం లేదని వాపోయారు. బ్యాంకులో అప్రైజర్‌గా పని చేసే నాగార్జునకు తాము ఇచ్చిన వస్తువుల కంటే తక్కువగా ఇస్తున్నారని, కొన్నింటిని మాయం చేశారని ఆరోపించారు. మరోవైపు దీనిపై ఇప్పటికే బ్యాంకు ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. తమ ఆభరణాలు కనిపించడం లేదని పలువురు ఖాతాదారులు గురువారం రాత్రి 9 గంటల వరకూ బ్యాంకు వద్దే నిరీక్షించారు.

శుక్రవారం ఉదయం బ్యాంకు సిబ్బందిని లోనికి పోకుండా అడ్డుకున్నారు. విషయం తెలిసిన ఎస్ఐ పాల్ రవీంద్ర అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రోజుకు 50 మంది ఖాతాదారులకు ఆభరణాలను తిరిగిచ్చేలా ఒప్పించడంతో ఆందోళన విరమించారు. అయితే, బ్యాంకు రసీదుల్లో ఎన్ని ఆభరణాలను నమోదు చేశారో తెలియడంలేదని ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది ఆరు వస్తువులను తనఖా పెట్టగా వాటిల్లో నాలుగు వస్తువులనే ఖాతాదార్ల పేరుతో రికార్డుల్లో నమోదు చేశారని, మిగతా వస్తువులను మరో పేరు మీద అప్రైజర్ అవకతవకలకు పాల్పడ్డారని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సుమారు రూ.కోటిన్నర వరకు అవకతవకలు జరిగినట్లు తెలిసింది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ఖాతాదార్లకు న్యాయం చేస్తామని బ్యాంకు మేనేజర్ మధుబాబు తెలిపారు.

క్రోసూరు సభలో ప్రసంగిస్తున్న లోకేష్

మాటతప్పాడు... మడమతిప్పాడు..

- విద్యుత్ ఛార్జీలు, రాజధాని విషయంలో వెనక్కి తగ్గిన జగన్ : లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగేళ్లలో తొమ్మిదిసార్లు పెంచారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా పల్నాడు జిల్లా క్రోసూరులో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. క్రోసూరులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ బిల్లు పట్టుకుంటేనే షాక్ కొడుతోందన్నారు. ప్రతి యూనిట్‌పై 'జె' ట్యాక్స్ వేస్తున్నారని ఆరోపించారు. ప్రతి నెలా విద్యుత్ చార్జీలను పెంచడం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. వినియోగించిన యూనిట్ల కంటే సర్‌ఛార్జీల రూపంలో అదనపు బాదుడు ఎక్కువైందని తెలిపారు. అమరావతిలోనే రాజధాని అని ఎన్నికల ముందు జగన్ స్పష్టంగా చెప్పారని, ఎన్నికల్లో గెలిచిన తరువాత మూడు రాజధానుల పేరుతో కొత్త నాటానికి తెరదీశారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన అమరావతిని విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ టిడిపి నినాదమని పేర్కొన్నారు. ఆర్‌టిసి ఛార్జీలను మూడుసార్లు భారీగా పెంచారన్నారు. వంద సంక్షేమ పథకాలను రద్దు చేసి ప్రజలను మోసం చేశారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పన్నుల భారం తగ్గిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పాదయాత్రలో మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే మహిళా సాధికారత

- టిడిపి ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళా సాధికారత, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షలు వరకూ సున్నా వడ్డీ రాయితీ వర్తింపజేయడంతో మహిళలు పెద్ద యెత్తున లబ్ధి పొందారని అన్నారు. వడ్డీ రాయితీని రూ.10 లక్షల వరకూ వర్తింపజేస్తానని గత ఎన్నికల మేనిఫెస్టోలో మాయమాటలు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.3 లక్షలకే కుదించారని పేర్కొన్నారు.కోటి మందికిపైగా డ్వాక్రా సభ్యులుండగా, 37 లక్షల మందికి రూపాయి కూడా లబ్ధి చేకూరలేదన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మొండిచేయి చూపించారన్నారు. స్త్రీనిధి పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. దిశా యాప్, దిశా పోలీస్ స్టేషన్ల పేరుతో అధిక ప్రచారం చేస్తున్న ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులు, అదృశ్యానికి సంబంధించి నమోదైన నేరాలపై సమాధానం ఏమిటని ప్రశ్నించారు.

ఎస్ఐ క్వాలిఫై అభ్యర్థులకు 28 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ఏడాది నవంబర్ 28న ఎస్ఐ పోస్టుల కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌లో పరీక్షలు రాసి అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 28 నుంచి దేహదారుఢ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 57,923 మంది అభ్యర్థులు రాతపరీక్షల్లో అర్హత సాధించగా, సర్టిఫికెట్ల స్క్రూటినీలో 56,116మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో 17,371 మందికి, ఏలూరులో 9,685 మందికి, గుంటూరులో 12,956 మందికి, కర్నూలులో 16,104మందికి దేహదారుఢ్య పరీక్షలను నిర్వహిస్తామని, ఈనెల 14 నుంచి ఎస్ఎల్‌పిఆర్‌బి వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

పోక్సో కేసులో దోషికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్ (విజయనగరం)

కన్న కూతురితోపాటు, ఆమె స్నేహితురాలిపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడికి శుక్రవారం జిల్లా కోర్టు 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధించింది. బాధిత బాలికలు ఒక్కొక్కరికి రూ.4లక్షలు చొప్పున నష్టపరిహారం మంజూరు చేసింది. ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పార్వతీపురం పట్టణం కొత్తవలసకు చెందిన రొంపిల్లి రామకృష్ణ భార్య చనిపోయింది. గత ఏడాది జులైలో నాలుగో తరగతి చదువుతున్న తన కుమార్తెపై అత్యాచారానికి పాల్పడడమే కాకుండా, వారం రోజుల తర్వాత ఆమె స్నేహితురాలిపై కూడా అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో చట్టంతో పాటు వేర్వేరుగా పట్టణ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులకు అప్పటి డిఎస్‌పి ఎ.సుభాష్ దర్యాప్తు అధికారిగా, దిశ సెల్ డిఎస్పీ ఎస్ఆర్ హర్షిత ట్రయల్ పర్యవేక్షణ నిర్వహించారు. వీరివురు కృషితో ఏడాది కాలంలో దోషికి శిక్ష వేయించగలిగారు. నేరం రుజువు కావడంతో శుక్రవారం పోక్సోకోర్టు జిల్లా జడ్జి షేక్‌సికిందర్‌బాషా దోషులకు శిక్ష విధించారు.

టిడ్కో ఇళ్ల రుణాలు రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి

రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. గుంతలతో జనం ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమల విజృంభణతో పలు రకాల వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. నెల్లూరు నగర ప్రజలకు తాగునీరు కూడా సక్రమంగా అందడం లేదన్నారు. పేదలు కూడా గత్యంతరం లేని పరిస్థితుల్లో నీళ్లు కొనుక్కొని తాగాల్సి వస్తోందని తెలిపారు. తాము సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్నాం, అంతా మారిపోతుందని ప్రభుత్వం గొప్పలు చెబుతోందన్నారు. సంక్షేమం పేరుతో అభివృద్ధి, మౌలిక సదుపాయాలను గాలికొదిలేయడం సరికాదన్నారు. చేయడానికి పనిలేక, వేతనం సరిగా రాక, ఆదాయం పెరగక, ప్రభుత్వం ఇచ్చే అరకొర సంక్షేమంతో కుటుంబం అంతా బతికేస్తుందా? అని ప్రశ్నించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యులు ఏవీకొనలేని, తినలేని దుస్థితిలో ఉన్నారన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారంగా మారిందన్నారు. రూ.2 వందలు బిల్లు వస్తే, ట్రూఅప్ ఛార్జీల పేరుతో 2015 నుంచి ఉపయోగించిన దానికీ కలిపి బిల్లులు ఇస్తున్నారన్నారు. ఈ డబ్బంతా ప్రయివేట్ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం దోచిపెడుతోందని విమర్శించారు. విద్యుత్ రంగంలో వస్తోన్న ఆదాయం చూసుకొని జల, వాయు, పవన, సోలార్ విద్యుత్ పేరుతో బడా వ్యక్తులు రంగంలోకి వస్తున్నారన్నారు. మరోపక్క విద్యుత్‌రంగ కార్మికులు సమస్యలతో సతమతమవుతూ తీవ్ర ఆందోళనతో ఉన్నారని, ఉద్యమబాట పట్టారని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు, సంపన్నులకు యుద్ధం జరుగుతోందని చెబుతోన్న జగన్... ఎవరి పక్షమో చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రధాని మోడీకి లొంగిపోయి రాష్ట్రాన్ని అదానీ చేతిలో పెడుతున్నారని విమర్శించారు. ప్రజాప్రయోజనం కోసం కాకుండా జగన్ సొంత ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో బిజెపికి వైసిపి ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా ఇవ్వనందుకా?, విభజన చట్టం అమలు చేయనందుకా? నిత్యావసర సరుకుల ధరలు పెంచినందుకా?, మణిపూర్‌ను తగలబెట్టినందుకా? మద్దతు ఇచ్చారు అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ మొదటి వారంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొండ కోనల నుంచి ఢిల్లీ దాకా...

- జాతీయ సమస్యగా రూపుదిద్దుకున్న 'పోలవరం'
- వెలుగులోకి నిర్వాసితుల గోస
- రాజకీయ ఎజెండా చేసిన సిపిఎం

ఢిల్లీలో పోలవరం నిర్వాసితుల ధర్నాలో పాల్గొన్న సీతారాం ఏచూరి తదితరులు (ఫైల్)

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి– అమరావతి

నిన్న మొన్నటి వరకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గోస అడవి కాసిన వెన్నెల. నేడు 'పోలవరం' అంటే నిర్వాసితులేననే విధంగా పరిస్థితి మారింది. కారుమబ్బుల చాటునున్న పోలవరం నిర్వాసితుల సమస్య నేడు జాతీయ సమస్యగా రూపుదిద్దుకుంది. ఒకానొక సమయంలో నర్మద, తెహ్రీ డ్యామ్‌ల కింద భూములు, ఇళ్లు కోల్పోయిన అభాగ్యుల గురించి దేశం మాట్లాడుకోగా, ప్రస్తుతం మన పోలవరం నిర్వాసితుల సమస్య దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంతగా పోలవరాన్ని వెలుగులోకి తెచ్చిన, రాజకీయ ఎజెండాగా మార్చిన ఘనత సిపిఎంకే దక్కుతుంది. దాదాపు దశాబ్దంన్నర కిందనే లక్షలాది మందిని, అందులోనూ అత్యధికంగా ఏజెన్సీ గిరిజనులను ముంచి పోలవరం కడతామన్నప్పటి నుంచీ పలు రూపాల్లో దశలు దశలుగా సిపిఎం పోరాడుతోంది. రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ హోదా వచ్చాక నిర్వాసితుల సమస్యలపై కేంద్రీకరించి ఉద్యమిస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం, తమ సర్వస్వం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిరాశ్రయులను విస్మరించి కేవలం డ్యామ్ పనులపైనే దృష్టి సారించి అన్యాయం తలపెడుతున్న ఉదంతాన్ని వెలుగులోకి తెచ్చి ఆందోళనలు చేస్తోంది. అయినా చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తుండటంతో తాడోపేడో తేల్చుకునేందుకు జూన్ 20 నుంచి జులై 4 వరకు పక్షం రోజుల పాటు 'పోలవరం నిర్వాసితుల పోరు కేక' పేరిట 400 కిలోమీటర్ల దూరం అల్లూరి జిల్లా నెల్లిపాక నుంచి విజయవాడ వరకు మహా పాదయాత్ర చేపట్టి సర్వత్రా సంఘీభావాలు, మన్ననలు పొందింది.

కేంద్రంలో కదలిక

పాదయాత్ర చివరి రోజు విజయవాడలో నిర్వహించిన ధర్నాలో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి పోరు ఆగదని సిపిఎం హెచ్చరించింది. చట్టాల ప్రకారం, ప్రభుత్వాలు ఇస్తామన్న మేరకు నిర్వాసితులకు సహాయ పునరావాసం (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. 2022 నాటి వరద బీభత్సాన్ని, ముంపు గ్రామాల ప్రజల దుస్థితిని లోకం కళ్లకు కట్టింది. మొన్న ఆగస్టు 7న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద పోలవరం నిర్వాసితులతో భారీ ధర్నా చేసింది. ఆర్ అండ్ ఆర్ ఇవ్వకపోతే ప్రాజెక్టు నిర్మాణం సాగదని హెచ్చరించింది. 1986, 2022 వరదల్లో మునిగిన అన్ని గ్రామాలకూ తొలి దశలోనే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఢిల్లీ ధర్నాతో దేశం అనివార్యంగా పోలవరం వైపు చూడక తప్పలేదు. మొన్నటి వరకు ఆర్ అండ్ ఆర్ తమ బాధ్యత కాదని మడతపేచీలు పెడుతూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆ మాట అనట్లేదు. తొలిదశలో 41+ మీటర్ల వద్ద నీటి నిల్వ కోసం, వరదలతో దెబ్బతిన్న స్ట్రక్చర్స్ మరమ్మతులకు కలిపి రూ.12 వేల కోట్లిచ్చేందుకు ఆర్థికశాఖలోని వ్యయ విభాగం లాంఛనప్రాయంగా ఒప్పుకున్నట్లు చెపుతోంది. కేంద్ర కేబినెట్‌లో ఆమోదం పొందాలని మెలిక పెట్టింది.

డ్యామ్ మాత్రమే కాదు...

ఇంతకాలం స్పిల్‌వే, గేట్లు, రివర్స్ టెండరింగ్‌తో ప్రధాన కాల్వల నిర్మాణ ప్యాకేజీలు, గత టిడిపి ప్రభుత్వంలో జరిగాయంటున్న తప్పిదాలపైనే వైసిపి ప్రభుత్వం మాట్లాడుతూ వచ్చింది. సిపిఎం పాదయాత్రతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. సిపిఎం, నిర్వాసితులబృందంతో ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు విజయవాడలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజమండ్రిలో ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌తో మరో సమావేశం పెట్టించారు. కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ వెళ్లొచ్చారు. కొంచెం ఆలస్యంగానైనా మొక్కుబడిగా వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. నిర్వాసితుల గురించి పలాయనవాదం వినిపించారు. 'పోలవరం కట్టేది నేను కాదు కేంద్రం. నిర్వాసితులకు కేంద్రమే డబ్బులివ్వాలి. తొలిదశకు 17 వేల కోట్లడిగాం. 12 వేల కోట్లిస్తామన్నారు. వాటిలో 5,200 కోట్లు నిర్వాసితులకు ఖర్చు చేస్తాం. కేంద్ర కేబినెట్ ఆమోదించాలి. అది నా చేతుల్లో లేదు. అందుకే గట్టిగా హామీ ఇవ్వలేకపోతున్నా' అన్నారు. గతేడాది వరదల సమయంలోనూ సిఎం ఇదే పాట పాడారు. రూ.55 వేల కోట్ల అంచనా వేసిన రెండవ డిపిఆర్‌కు కేంద్రం ఆమోదం తెలపలేదు. దానిలో రూ.35 వేల కోట్లు ఆర్ అండ్ ఆర్‌కే ఎస్టిమేట్ చేశారు. ఆ అమౌంట్ ఎప్పుడొస్తుంది? ఎప్పటికి ఆర్ అండ్ ఆర్ పూర్తి చేస్తారు? కేంద్రంపై పోరాడి, అవసరమైతే నిలదీసి నిధులు తేవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దయాదాక్షిణ్యాలకు నిర్వాసితులను వదిలేయడం చేతగానితనం, బాధ్యతారాహిత్యం. ప్రభుత్వం వల్లె వేస్తున్న 'ఫ్యాక్ట్ చెక్'లోనూ అబద్ధాలే వండి వారుస్తోంది.

గుర్తించక తప్పని పరిస్థితి

జాతీయ హోదా వచ్చాక తామే ఎక్కువ శాతం ప్రాజెక్టు పనులు చేశామని చెప్పుకుంటున్న టిడిపి ఐదేళ్లలో ఏనాడూ నిర్వాసితులను పట్టించుకోలేదు. ప్రతి సోమవారం పోలవరంపై చంద్రబాబు రివ్యూ చేశానంటున్నా, పదుల సంఖ్యలో ప్రాజెక్టు సైట్‌ను విజిట్ చేశానంటున్నా నిర్వాసితులకు చేసింది అరకొరే. ఆయనే చేసి ఉంటే ఇప్పుడు సమస్య ఎందుకు వస్తుంది? నిర్వాసితులకు జగన్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని సిపిఎం పాదయాత్ర తర్వాత టిడిపి విమర్శిస్తోంది. ప్రాజెక్టుల సందర్శన పేరిట పోలవరంపై చంద్రబాబు చేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో నిర్వాసితుల కోసం మూడు నాలుగు పేజీల స్పేస్ కేటాయించారు. పోలవరం సందర్శన సమయంలోనూ నిర్వాసితుల గురించి ప్రస్తావించారు. చంద్రబాబులో, టిడిపిలో వచ్చిన ఈ మార్పు నిర్వాసితుల ఆందోళనలతోనే. ఇక ఉమ్మడి గోదావరి జిల్లాల్లో 'వారాహి' యాత్ర చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అడపాదడపా పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నారంటే నిర్వాసితుల ఆందోళనల వల్లనే. అయితే కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించట్లేదు. కాగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సమయంలోనే ఢిల్లీలో పోలవరం నిర్వాసితుల ధర్నా జరగ్గా, అక్కడికి ఇతర రాష్ట్రాలకు, పార్టీలకు చెందిన నాయకులు, ఎంపిలు వెళ్లి సంఘీభావం తెలిపారు. పార్లమెంట్‌లో లేవనెత్తుతామని హామీ ఇచ్చారు. కానీ మన రాష్ట్రానికి చెందిన వైసిపి, టిడిపి ఎంపీలు ఆ ఛాయలకు వెళ్లలేదు. కనీసం పార్లమెంట్‌లో లేవనెత్తలేదు. దాంతోనే పోలవరం నిర్వాసితుల పట్ల ఆ పార్టీల వైఖరి అర్థమవుతుంది. ఢిల్లీ ధర్నాలో సిపిఎం ఒక పిలుపునిచ్చింది.. రానున్న ఎన్నికల్లో ఓట్లడగడానికి వచ్చిన ఆయా పార్టీలను నిలదీయమంది. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అంటుండగా ప్రాజెక్టుకు జీవం పోసిన నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కొన్ని పార్టీలు కూరలో కరివేపాకులా చూస్తున్నాయి. రాష్ట్ర ప్రజలందరూ బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది.

రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలపై
పంజాబ్ - హర్యానా హైకోర్టు స్టే

చండీగఢ్ : రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) ఎన్నికలపై పంజాబ్–హర్యానా హైకోర్టు శుక్రవారం స్టే విధించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం శనివారం జరగాల్సిన ఎన్నికలు నిలిచిపోయాయి. హర్యానా రెజ్లింగ్ అసోసియేషన్ (హెచ్‌డబ్ల్యుఐ) వేసిన పిటీషన్ విచారణలో గురువారం ఈ స్టే విధించింది. ఈ నెల 12న జరిగే ఎన్నికల్లో హర్యానా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ (హెచ్ఎడబ్ల్యు)కు ఓటు వేసేందుకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ పిటీషన్ దాఖలయింది. రిటర్నింగ్ అధికారి హెచ్ఎడబ్ల్యుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడానికి హెచ్ఎడబ్ల్యును అనుమతిస్తే అది పక్షపాతం గానూ, డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికలు చట్ట విరుద్ధంగా మారతాయని హెచ్‌డబ్ల్యుఐ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. హర్యానా ఒలింపిక్ అసోషియేషన్ (హెచ్ఒఎ)తో హెచ్ఎడబ్ల్యు అనుసంధానించబడలేదని తెలిపారు. ఈ వాదనలు విన్న హైకోర్టు తదుపరి ఉత్వర్వులు ఇచ్చేవరకూ ఎన్నికలపై స్టే విధించింది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నమోదిత కార్యాలయం: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్–II, అన్నా సలై, చెన్నై, టిఎన్–600 002.
డిమాండ్ నోటీసు - సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు
ఈక్విటాస్ హౌసింగ్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇహెచ్ఎఫ్ఎల్)/ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇఎఫ్ఎల్)/ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్ఎఫ్‌బి) నుండి దిగువ రుణగ్రహీత/లు రుణం పొందినారని ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది. సదరు రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు మరియు ఆర్‌బిఐ ద్వారా జారీ చేసిన ...

రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు (శాఖ పేరు)	13(2) నోటీసు తేదీ మరియు క్లెయిమ్ మొత్తం	సెక్యూర్డ్ అస్సెట్ వివరణ (స్థిరాస్తి)
శాఖ: గుంటూరు L. No: SEGNTUR0323381 రుణగ్రహీత పేరు: శ్రీ. కొసన లావణ్య, హామీదారు పేరు : శ్రీ.కొసన వెంకటరమణికంత	04-07-2023 & 635533	... డో.నం.13–65, పాత బ్లాక్ నం.1, కొత్త బ్లాక్ నం.13, మూల్యాంకనం నం.65, డో.నం.401/5 లో కొలిచే 230 చ.గ.లు. లేదా 193.2 చ.మీ.లు., క్రింది విధంగా ఉన్న హద్దులు : ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: కుంచల శ్రీనివాసరావు ఆస్తి సరిహద్దు, తూర్పు: అచ్చి ఆదినారాయణ ఆస్తి సరిహద్దు, పడమర: బండారుపల్లి సామ్రాజ్యం ఆస్తి సరిహద్దు. కొలతలు : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు చేబ్రోలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న కొలతలు 230 చ.గ.లు. లేదా 193.2 చ.మీ.లు.

ప్రదేశం: గుంటూరు తేది: 12.08.2023 — అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పోరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై –600 001
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("రూల్స్") యొక్క నిబంధనల క్రింద
కింద సంతకం చేసిన చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువ సంతకం చేసిన వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర.సం	రుణ ఖాతా నెం.& రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి యొక్క వివరాలు
1.	రుణ ఖాతా నెం. HL05RAS000000220 ...	₹ 20,49,629/-	09.08.2023 రూ.28,18,557/-	గుంటూరు జిల్లా, పొట్లూరి గ్రామ పంచాయతీ ఏరియా, ...
2.	రుణ ఖాతా నెం. X0HLGUT000002737923 ...	₹ 22,00,000/-	09.08.2023 రూ.26,37,278/- ; పునర్నిర్మాణ మొత్తం ₹ 22,68,461/-	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ...

... నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ — మెసెర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున
తేది: 09.08.2023 — అధీకృత అధికారి

లాట్ మొబైల్స్‌లో వార్షికోత్సవ ఆఫర్లు

11వ వార్షికోత్సవ ఆఫర్లను ఆవిష్కరిస్తున్న లాట్ మొబైల్స్ డైరెక్టర్లు ఎం అఖిల్, ఎం సుప్రజ

హైదరాబాద్ : మల్టీబ్రాండ్ మొబైల్ రిటైల్ చెయిన్ లాట్ మొబైల్స్ 11 వార్షికోత్సవం సందర్భంగా నూతన ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం అఖిల్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 150కి పైగా స్టోర్స్‌లో భారీ డిస్కౌంట్లపై ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. రూ.3,999 విలువ చేసే ఎయిర్‌పాడ్స్ లేదా వైర్‌లెస్ బ్లూటూత్ హెడ్‌సెట్‌లను కేవలం రూ.11కే అందిస్తామన్నారు. తమ వద్ద కొనుగోలు చేసే ప్రతీ స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టివి, ఎయిర్ కండీషనర్స్ ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై రూ.2500 వరకు ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు. తమ వద్ద ప్రారంభ ధర రూ.8,499 నుంచి స్మార్ట్ టివిలు, రూ.16,500తో బ్రాండెడ్ ల్యాప్‌టాప్‌లు లభ్యమవుతాయన్నారు. పలు మొబైల్స్‌పై రూ.10వేల వరకు క్యాష్ బ్యాక్, స్మార్ట్ గాడ్జెట్స్‌పై 80 శాతం వరకు తగ్గింపుతో ఉత్పత్తులు లభ్యమవుతాయని ఆ సంస్థ డైరెక్టర్ ఎం సుప్రజ తెలిపారు.

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Small Finance Bank
కార్పొరేట్ ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు-600 002. ఫోన్: 044-42995000, 044-42995050.
స్వాధీనతా ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)
(స్థిరాస్తి)
ఏదైతే, క్రింది సంతకందారు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఒక కార్పొరేటెడ్ కంపెనీ యొక్క ...
స్థిరాస్తి వివరణ
...
తేదీ: 09.08.2023 ప్రదేశం: గుంటూరు — అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

రుషికొండలో పర్యటిస్తున్న పవన్ కల్యాణ్

ఉద్రిక్తతల నడుమ
పవన్ రుషికొండ పర్యటన

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం), గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలో వారాహి విజయయాత్రలో భాగంగా రెండో రోజైన శుక్రవారం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తలపెట్టిన రుషికొండ పర్యటన తీవ్ర ఉద్రిక్తతల నడుమ సాగింది. గురువారం సాయంత్రం జగదాంబ కూడలిలో నిర్వహించిన సభలో పవన్ చేసిన వ్యాఖ్యలు రెచ్చగొట్టేవిగా ఉన్నాయంటూ అధికార, పోలీసు యంత్రాంగం శుక్రవారం ఆయన రుషికొండ పర్యటనకు అనుమతులు నిరాకరించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 12 గంటలకు పవన్ కల్యాణ్ రుషికొండ బయలుదేరాల్సి ఉన్నప్పటికీ ఆయనకు అనుమతులు ఇవ్వలేదు. నోవాటల్ హోటల్ నుంచి బయటకు రానీయకుండా 300 మంది పోలీసులు బీచ్ రోడ్డులో మోహరించారు.

అయినా, వెనక్కి తగ్గేది లేదని, మధ్యాహ్నం మూడు గంటలకు పవన్ కల్యాణ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా రుషికొండ పర్యటన చేస్తారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివశంకర్, నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ, పంచకర్ల రమేష్‌బాబు ప్రకటించారు. ఈ క్రమంలో షరతులతో కూడిన అనుమతులను మధ్యాహ్నం మూడు గంటలకు పోలీసులు ఇచ్చారు. రుషికొండ ప్రాంతంలోని ఎడమవైపు రోడ్డులో మాత్రమే పవన్ కాన్వాయ్ వెళ్లాలని, అందులో ఏడు వాహనాలు, ఒక మీడియా వాహనం మాత్రమే ఉండాలని, 30 మందికి మించరాదని ఆంక్షలు విధించారు.

మీడియాతో పవన్ మాట్లాడరాదని, బహిరంగంగానూ ఎటువంటి వ్యాఖ్యలూ చేయరాదని నిబంధనలు పెట్టారు. ఈ నేపథ్యంలో 5.10 గంటలకు పవన్ కాన్వాయ్ నోవాటల్ హోటల్ నుంచి రుషికొండకు బయలుదేరింది. అడుగడుగునా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి జనసేన కార్యకర్తలను అడ్డుకున్నారు. జోడుగుళ్లపాలెం వద్ద కేవలం పవన్ కల్యాణ్ కాన్వాయ్‌తోపాటు మీడియావాహనాన్ని మాత్రమే అనుమతించారు. అయితే, రుషికొండ వద్ద ఉన్న గీతం కళాశాల విద్యార్థులు ఒక్కసారిగా కళాశాల నుంచి బయటకు వచ్చి పవన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. దీంతో, పోలీసులు మళ్లీ పవన్‌ను కాసేపు నిలువరించారు. తుదకు రుషికొండ ప్రాంతంలో ప్రభుత్వం నిర్మిస్తున్న భవనాలను పరిశీలించిన పవన్... మీడియాతో మాట్లాడి సాయంత్రం 6.15 గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు.

రుషికొండను ధ్వంసం చేశారు : పవన్

రుషికొండ పర్యటన అనంతరం మీడియాతో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో గుప్పెడు మట్టి తీసినా కేసులు పెడతారని, అటువంటిది రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డగోలుగా నిబంధనలు అతిక్రమించి రుషికొండపై నిర్మాణాలు సాగించిందని విమర్శించారు. ప్రకృతి విపత్తుల నుంచి విశాఖను కాపాడుతున్న రుషికొండను జగన్ నివాసం కోసంధ్వంసం చేయడం సరికాదన్నారు. వైసిపి నేతలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులను అడ్డగోలుగా దోచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘిస్తుంటే ఎలా అని ప్రశ్నించారు. రుషికొండపై నిర్మాణాలకు గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి ఉందా? అని పవన్ ప్రశ్నించారు.

పవన్‌కు పోలీసుల నోటీసులు
రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ అభియోగం

వారాహి విజయ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ గురువారం సాయంత్రం విశాఖ జగదాంబ జంక్షన్లో నిర్వహించిన సభలో చేసిన ప్రసంగంపై పోలీసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. రెచ్చగొట్టే ఉపన్యాసం చేశారని, యువతను తప్పుదారి పట్టించేలా ప్రభుత్వంపై విమర్శలకు దిగారని, నిబంధనలను ఉల్లంఘించారని ఈ నోటీసులో పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వ్యంగ్యాస్త్రాలు, మందు, గంజాయికి లింకు పెట్టి... ఆంధ్రా యూనివర్సిటీపై విమర్శలు చేయడం వంటి విషయాలను ఆ నోటీసుల్లో పేర్కొన్నట్టు సమాచారం.

ర్యాంకుల కోసం పేపర్ లీకులు : ఆర్ నారాయణమూర్తి

ప్రజాశక్తి – టెక్కలి (శ్రీకాకుళం జిల్లా)

విద్య ప్రైవేటీకరణ వల్ల సంస్థల మధ్య పోటీ పెరిగి, ర్యాంకుల కోసం పేపర్ లీకేజీ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని సినీనటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి అన్నారు. దీనివల్ల యువత నష్టపోవడమే కాకుండా మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. టెక్కలిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రణవి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, శ్రీవిద్య జూనియర్ కళాశాలలో విద్యార్థులతో శుక్రవారం ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే దుష్ఫలితాలు ఇతివృత్తంగా 'యూనివర్సిటీ' సినిమాను తెరకెక్కించినట్లు తెలిపారు. స్థానిక నటీనటులతో విద్యార్థులు, యువతకు ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో వాటిల్లుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు ఈ చిత్రంలో చూపామన్నారు. ఈ సినిమాను ఆదరించాలని కోరారు. అభ్యుదయవాదులు విద్యాసంస్థలను నెలకొల్పినా, కార్పొరేట్ సంస్థల పోటీని తట్టుకోలేకపోతున్నాయన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్యం కావల్సిన యువత వాటి ద్వారానే నిర్వీర్యమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి.బి దేవి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, కార్యదర్శి పి.సూర్యనారాయణ, ఆర్.వెంకటరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్‌కుమార్, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుబంధం–IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ–వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్‌డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ [CIN: U65993DL2002PLC115769] ("సెక్యూర్‌డ్ క్రెడిటార్"), సెక్యూర్‌డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, భీమిశెట్టి విచ్చేశ్వరరావు (యజమాని శ్రీ విఘ్నేశ్వర ఏజెన్సీస్), భీమిశెట్టి నాగలక్ష్మి మరియు భీమిశెట్టి నిర్మల నుంచి సెక్యూర్‌డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు 09.08.2023 నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు 08.08.2023 వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. HLLAVJW00299195 కింద బాకీవున్న రూ. 1,14,52,443/- (ఒక కోటి పద్నాలుగు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రికవరి చేసేందుకు "ఎక్కడ ఉన్నది అక్కడ", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఉన్నదేదైనా" ప్రాతిపదికన 31.08.2023న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 ...
రిజర్వు ధర రూ. 1,65,00,000/- ... రూ. 16,50,000/- ...
స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు
...
వివరాల కొరకు www.acreindia.in లో ... www.auctionfocus.in ...
తేది: 10.08.2023
స్థలం: విజయవాడ
సంతకం చేసినవారు, అధీకృత అధికారి, ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్

సంపాదకీయం

'ఇండియా' తొలి విజయం

మణిపూర్ మారణకాండపై నోరు మెదపని కేంద్ర ప్రభుత్వంపై తమకు విశ్వాసం లేదంటూ ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం..మూడు రోజుల చర్చ అనంతరం గురువారం మూజువాణి ఓటుతో వీగిపోయింది. మోడీ సర్కార్ వ్యూహాత్మక 'మౌనవ్రతం' భగ్నమైంది. ఇది అందరూ ఊహించిందే. మణిపూర్‌లో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో బిజెపి 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవ్వడం, మానవ హక్కుల హననంపై అంతర్జాతీయ సమాజం సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మోడీని సభకు రప్పించి, జవాబులు రాబట్టాలనే ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో సాంకేతికంగా బిజెపి విజయం సాధించినా.. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం.. మోడీని సభకు రప్పించి మణిపూర్‌పై ఆయన మౌనవ్రతాన్ని భగ్నం చేసిన ప్రతిపక్షాల కూటమిదే అసలుసిసలైన విజయం.

దేశ, ప్రజా ప్రయోజనాలకు ముప్పు తెచ్చే విధానాలతో ప్రభుత్వం దారితప్పి నడుస్తున్నప్పుడు కళ్లెం వేసి దారికి తెచ్చేందుకు ప్రతిపక్షాలకున్న గొప్ప ఆయుధమే అవిశ్వాసం. రాజ్యాంగంలో అవిశ్వాస తీర్మానం గురించి నేరుగా ప్రస్తావించలేదు. కానీ అధికరణ 75(3) ప్రకారం.. కేంద్ర మంత్రిమండలి సమిష్టిగా దిగువసభ (ది హౌస్ ఆఫ్ పీపుల్ – ప్రజల సభ)కు బాధ్యత వహించాల్సి వుంటుంది. దీని అర్థం అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రజల సభలోని ప్రతి సభ్యునికీ మంత్రి మండలి బాధ్యత వహించాల్సిందే. ఈ బాధ్యత ఆధారంగానే అవిశ్వాస తీర్మానం రూపంలో ప్రతిపక్షాలకు ఒక బలమైన ఆయుధం దక్కింది. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు దానిని ఆయన 'అవమానాన్ని మించిన భారం'గా అభివర్ణించారు. ఒక ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించారంటే అది సదరు ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాల్సిన స్థితి అని వాజ్‌పేయి మాటలను బట్టి అర్థం అవుతుంది. కానీ మూడురోజుల పాటు చర్చ జరిగితే రెండు రోజులు ముఖం చాటేసి చివరి రోజు ప్రసంగించిన మోడీ చెప్పిందేమిటీ? అవిశ్వాసం తీర్మానం తమ ప్రభుత్వానికి 'దేవుడు ఇచ్చిన వరం'గా అభివర్ణించారు. సిగ్గుఎగ్గూ అన్నీ వదిలేశారన్నమాట! దాదాపు గంటన్నర పాటు ప్రసంగించిన ఆయన మూడు నిమిషాలు మినహా సాంతం ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడంతోనే సంబరపడ్డారు. మణిపూర్‌లో జరగరాని ఘటనలు జరిగాయని, గాయాన్ని పూడ్చి శాంతి నెలకొల్పుతామని ముక్తసరిగా ముగించారు.

స్వీయ ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించినప్పుడు సభాధినేతగా సభకు హాజరై చర్చలో సభ్యులు లేవనెత్తే అంశాలను ఆలకించి వారిని సమాధానపర్చి అటు సభ్యుల్లోనూ, ఇటు దేశ ప్రజానీకంలోనూ విశ్వాసం నింపడం నిజాయితీగల ప్రభుత్వాధినేత చేసే పని. ప్రజలకు తాము చేసిన మేలును వివరించి..భరోసానివ్వడం నైతిక ధర్మం. కానీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి నిరంకుశ చర్యలతో ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు దేశ వనరులను దోచిపెడుతూ వినాశకర పాలన సాగిస్తున్న కేంద్రంలోని మోడీ సర్కార్‌కు రాజ్యాంగ నిబంధనలను గౌరవించే సోయి లేకపోవడం ఆశ్చర్యమేమీ కాదు. భారత రాజ్యాంగ పీఠికలోని మౌలిక సూత్రాలైన సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర భావనలు పరాయి దేశాలవని అవహేళన చేస్తూ సంఘ్ పరివార్ కనుసన్నల్లో నడుచుకునే నరేంద్ర మోడీ సర్కార్ భారత ప్రజాస్వామ్యంపైనా, పార్లమెంటరీ పాలనావ్యవస్థపైనా, సుప్రీంకోర్టుపైనా దాడికి తెగబడుతోంది. అవిశ్వాస తీర్మానానికి సరైన జవాబుదారీగా నిలబడటంలో ఘోరంగా విఫలమైన బిజెపి ప్రభుత్వం గందరగోళ పరిస్థితుల్లోనే ఢిల్లీ ఆర్డినెన్స్, ఎన్నికల సంఘం నిబంధనలు, అటవీ సంరక్షణ సవరణ చట్టం వంటి వినాశకరమైన బిల్లులను పార్లమెంటులో ఆమోదింపజేసుకుంది. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనాలిచ్చిన తీర్పులను సైతం తుంగలో తొక్కిందంటే దాని బరితెగింపును అర్థం చేసుకోవచ్చు. ఇంతటి అరాచకాల ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తే ప్రత్యేక హోదా, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు నిలదీయాల్సిన ఆంధ్రప్రదేశ్‌లోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు బిజెపి గట్టున నిల్చోవడం దుర్మార్గం. ఏదేమైనా ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' అధికార బిజెపి వెన్నులో వణుకు పుట్టిస్తోందన్న సంగతి ఈ అవిశ్వాసం తీర్మానంపై చర్చలో పాల్గొన్న మోడీ సహా అధికార పక్ష సభ్యుల ప్రసంగాల్లో ప్రతిధ్వనించింది. ప్రజల మధ్య విద్వేషాగ్ని రాజేసి సంఘ్ పరివారం సాగిస్తున్న అరాచకాలను ఎండగట్టేందుకు 'అవిశ్వాసం తీర్మానం' ద్వారా లభించిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవడంలో ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' సఫలీకృతమైందనే చెప్పాలి.

మహనీయుల మాట



నువ్వు ధైర్యంగా
ఒక అడుగు ముందుకేస్తే
విజయం పది అడుగులు
ముందుకొస్తుంది.
- రవీంద్రనాథ్ టాగూర్,
విశ్వకవి.

మెజార్టీ మతవాద రాజకీయాలు - దళితుల దుస్థితి

విశ్లేషణ

రామ్ పునియానీ

'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' (అందరినీ కలుపుకొని అందరి అభివృద్ధి) అని భారతీయ జనతా పార్టీ నినాదమిస్తుంది కానీ సమాజంలో బడుగు బలహీన వర్గాల పరిస్థితి రోజురోజుకూ మరింతగా దిగజారుతున్నది.

మెజార్టీ మతవాద రాజకీయాలకు ముస్లింలు ప్రధాన లక్ష్యంగా ఉండగా, దళితులను అణచివేయడం కూడా అంతే సమానమైన ప్రధాన అంశం. ఓవైపు దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు దిగజారుతుండడం, మరోవైపు దళితులకు బిజెపి, ఎన్నికలపరంగా దగ్గరవుతున్న విడ్డూర పరిస్థితులు పెరుగుతుండడం చూస్తున్నాం. ఈ ఆధిపత్య రాజకీయాలకు మూలవిరాట్టుగా దళితుల్ని హిందూ జాతీయవాద స్రవంతిలోకి చేర్చుకోవాలని చెప్పే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రభావం కూడా పెరుగుతున్నది.

పందొమ్మిదవ శతాబ్దం మధ్యకాలంలో హిందూ మతంలో అణచివేతకు గురైన ప్రజల విద్య, ఇతర హక్కుల కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 'దళితుడు' అనే పదాన్ని రూపొందించాడు. స్వామి వివేకానంద "భారతదేశ భవిష్యత్తు"పై చేసిన ప్రసంగంలో ఆసక్తికరమైన విషయాన్ని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఈ వర్గాల ప్రజలు చాలామంది కుల వ్యవస్థ అణచివేత కారణంగా ఇస్లాం మతాన్ని స్వీకరించారని ఆయనన్నారు.

సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం,అందరికీ తాగునీటి బావుల అనుమతి, దేవాలయాల్లోకి ప్రవేశించే హక్కు కోసం బి.ఆర్. అంబేద్కర్ చేపట్టిన అనేక అవిశ్రాంత పోరాటాల ద్వారా, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (1935) స్థాపన ద్వారా కొద్దిగా సానుకూల ఫలితాలు లభించాయి. విద్య, ఉద్యోగాలు, ఎన్నికల రంగంలో దళితులకు రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు కల్పించే నిర్ణయాత్మక చర్యల కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దళితుల జీవితాల్లో దీనివల్ల కలిగిన ప్రభావం, కొద్ది మేరకు సంభవించిన మార్పులు నత్తనడకన సాగాయి.

గడిచిన కొన్ని దశాబ్దాలలో దళితుల పరిస్థితులు మరీ అధ్వాన్నంగా మారాయి. వివిధ ఆర్థిక, సామాజిక, రాజకీయ సూచికలు ఈ క్షీణించిన పరిస్థితుల్ని తెలియజేస్తున్నాయి. 'నేషనల్ కొయలేషన్ ఆఫ్ స్ట్రెంథెనింగ్ ఎస్సీస్ అండ్ ఎస్టీస్' నివేదిక ప్రకారం షెడ్యూల్డ్ కులాల వారిపై నేరాలు 2021లో 1.2 శాతం పెరిగాయి. అదే సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లో ఎస్సీలపై అత్యాచారాలు అత్యధికంగా 25.8 శాతం నమోదు కాగా, రాజస్థాన్ 14.7 శాతం, మధ్యప్రదేశ్ 14.1 శాతంతో ఆ తరువాతి స్థానాల్ని ఆక్రమించాయి.

బిజెపి హిందూత్వ ఎజెండాతో సమాజాన్ని రెండుగా విభజించడానికి, అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్ని పక్క దోవపట్టించేందుకు అస్థిత్వ సమస్యల్ని లేవనెత్తుతున్నది. గోరక్షక దళాలు ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని, మూకదాడులతో మనుషుల ప్రాణాలు తీయడం నిత్యకృత్యమైపోయింది. ఈ ప్రచారాలతో

రెచ్చిపోయిన మూకల ఆగ్రహానికి ప్రధానంగా బలవుతున్నది ముస్లిములైనప్పటికీ దళితులు సైతం పెద్ద సంఖ్యలో హత్యగావించబడుతున్నారు. ఉనా లో జరిగిన భయానక ఘటన వాస్తవంగా ఏం జరుగుతున్నదో మనకు తెలియచేస్తున్నది.

చారిత్రక తప్పిదాలను సరిదిద్దడానికి దళితులకు రిజర్వేషన్ల కల్పన ఒక సాధనంగా వున్నమాట నిజమే కానీ, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇది కూడా దెబ్బతింటున్నది. ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లను ప్రవేశపెట్టడం ద్వారా వాటి లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతున్నది. కేవలం 5 శాతం శ్రామిక దళిత జనాభా మాత్రమే రిజర్వేషన్ల నుండి ప్రయోజనం పొందుతున్నారని సామాజిక శాస్త్రవేత్త, సుఖ్‌దేవ్ థోరట్ అభిప్రాయపడ్డాడు. అస్పష్టమైన ఆర్థిక ప్రాతిపదికతో దళితేతరులకు రిజర్వేషన్ల కల్పించడంకూడా వారి అవకాశాల అందుబాటును కుదించేస్తుంది. 'క్రీమీ లేయర్' (మెరుగైన దొంతర)ను ప్రవేశపెట్టడం, కుటుంబాలలో వ్యక్తుల ఆదాయాల్ని కలగాలపులగం చేయడం రిజర్వేషన్లకు ఒక వర్గాన్ని దూరం చేయడానికి దారి తీస్తుంది. 2018లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), అన్ని కళాశాలల్లో 700 ఖాళీలు ఉన్నాయని ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఆ సర్క్యులర్‌లో దళిత అభ్యర్థులకు కేవలం 2.5 శాతం పోస్టులు కేటాయించగా, ఎస్టీ అభ్యర్థులకు అసలు ఎలాంటి పోస్టులు రిజర్వ్ కాలేదు. ఇలాంటి చర్యలే ఈ వర్గాలను మరింత దుస్థితిలోకి నెడుతున్నాయి.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రణాళిక

భారతీయ జనతా పార్టీ ప్రతీ సందర్భంలోను దళితుల హక్కులు, నిబంధనలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని స్పష్టంగా తెలుస్తోంది. ఇది అర్థం కావాలంటే బిజెపి మాతృసంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ చరిత్రను, అది ఏ పరిస్థితుల్లో స్థాపించబడిందో క్లుప్తంగా తెలుసుకోవాలి. వలస పాలనా కాలంలో భారతదేశంలో సామాజిక సంస్కరణల ప్రక్రియ పుంజుకోవడం, దళితుల్లో విద్యను ప్రోత్సహించడానికి జ్యోతిరావు పూలే చేసిన ప్రయత్నాలు, ఆ తరువాత సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చూపిన చొరవ దళితుల్లో మరింత సామాజిక అవగాహనకు, స్పృహకు దారితీసింది. ఈ అవగాహనే 1920లలో మహారాష్ట్ర లోని విదర్భలో "బ్రాహ్మణేతర ఉద్యమానికి" బాట వేసింది, ఈ విధమైన మార్పులను అగ్రకులాలకు చెందిన వారికి మింగుడుపడలేదు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపనకు దారితీసిన కారణాలలో అదీ ఒకటి. హిందూ రాష్ట్ర ఎజెండా ఓవైపు ముస్లింలను, క్రైస్తవులను 'విదేశీయులుగా' పేర్కొంటూనే, మరోవైపున దళితులను బానిసలుగా పరిగణించిన మనుస్మృతి చట్టాల గురించి అదే పనిగా మాట్లాడ్డం మొదలుపెట్టింది. సమాజంలో సమానత్వం కోసం జరిగిన ప్రతి ఉద్యమాన్నీ అగ్రకులాలకు చెందిన వారు వ్యతిరేకించారు. భారత రాజ్యాంగం ఏర్పడినప్పుడు ఆర్‌ఎస్‌ఎస్, దాని మద్దతుదార్లు రిజర్వేషన్ల నిబంధనలను తీవ్రంగా వ్యతిరేకించారు.

రిజర్వేషన్ల అమలు చేయడం, ప్రభుత్వ రంగంలో విస్తృతంగా ఉద్యోగాలు కల్పించడం వల్ల దళితులు సామాజిక రంగంలోకి రావడం మొదలైంది. 1980లో దళిత సమాజం, సమానత్వం వైపు సాగించిన యాత్రను వ్యతిరేకించడంతో పాటు అహ్మదాబాద్‌లో దళిత వ్యతిరేక హింస కూడా చోటుచేసుకుంది. 1990లో మండల్ కమిషన్ నివేదికను అమలు చేయడంతో రథయాత్రకు భారీ ఊపు లభించి,

> **స్వయం సేవకుల (కార్యకర్తలు) విస్తారమైన నెట్‌వర్క్‌తో ఆర్‌ఎస్‌ఎస్, దళిత సమాజంలో ఎన్నికల పునాదిని ఏర్పరుచుకున్నది. దళితుల్ని హిందువులుగాను, ఇతర పార్టీలు ముస్లింలను బుజ్జగించేవిగాను ఎన్నికలకు ముందు 'ఆర్‌ఎస్‌ఎస్ పరివారం' ప్రచారం చేస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో ఇదే జరిగింది. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో, హిందువుల ప్రయోజనాలు కాపాడే పార్టీ, ముస్లింలను సంతృప్తిపరచని పార్టీ బిజెపి మాత్రమేనని దళితుల్లో ప్రచారం సాగింది. ఈ వ్యూహం ద్వారా ఎస్సీలకు రిజర్వ్ అయిన స్థానాల్లో విజయం సాధించింది.**

1992లో బాబ్రీ మసీదు కూల్చివేతకు దారితీసింది. వీటన్నిటి ద్వారా బిజెపికి పెద్దఎత్తున ఎన్నికల్లో పైచేయి సాధించడానికి మార్గం తెరుచుకుంది.

అదే సమయంలో బిజెపి ఆధిపత్య రాజకీయాలు, ఓవైపు దళిత సమాజాన్ని తొక్కిపడుతూనే వారిని సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థాయిలో ఆకర్షించేందుకు పనిచేశాయి. దళితులలో పని చేసేందుకు ఆర్‌ఎస్‌ఎస్ 'సామాజిక సామరస్య వేదిక'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ కుల వ్యవస్థను దెబ్బ తినకుండా ఆ పరిధిలోనే "హిందూ ఐక్యత" కాపాడుకోవాలనే సందేశాన్నిచ్చింది. అంబేద్కర్ "కుల నిర్మూలనకు" విరుద్ధంగా ఈ సంస్థ భిన్న కులాల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి దళితుల్లో పని చేసింది. సోషల్ ఇంజనీరింగ్ ద్వారా దళిత సమాజంలో కొంత భాగాన్ని ఆర్‌ఎస్‌ఎస్ తిప్పుకోగలిగింది. దళితుల్ని మంచి చేసుకోవడానికి యు.పిలో సుహేల్‌దేవ్ లాంటి ముఖ్యమైన దళిత వ్యక్తులను తీసుకొచ్చి, ముస్లిం వ్యతిరేకతను కూడా ఎక్కించడం మొదలు పెట్టింది. ఇది ఒక దెబ్బకు రెండు పిట్టలు వ్యవహారమే. దళితులను ప్రసన్నం చేసుకునేందుకు వారి ఇళ్ళలో బిజెపి భోజనాల తంతుతో, వారిలో ఒక వర్గాన్ని ఆకట్టుకుంది. "సంస్కృతీకరణ" అనబడే ఈ తతంగం బాగా ప్రచారమైంది.

స్వయం సేవకుల (కార్యకర్తలు) విస్తారమైన నెట్‌వర్క్‌తో ఆర్‌ఎస్‌ఎస్, దళిత సమాజంలో ఎన్నికల పునాదిని ఏర్పరుచుకున్నది. దళితుల్ని హిందువులుగాను, ఇతర పార్టీలు ముస్లింలను బుజ్జగించేవిగాను ఎన్నికలకు ముందు 'ఆర్‌ఎస్‌ఎస్ పరివారం' ప్రచారం చేస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో ఇదే జరిగింది. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో, హిందువుల ప్రయోజనాలు కాపాడే పార్టీ, ముస్లింలను సంతృప్తిపరచని పార్టీ బిజెపి మాత్రమేనని దళితుల్లో ప్రచారం సాగింది. ఈ వ్యూహం ద్వారా ఎస్సీలకు రిజర్వ్ అయిన స్థానాల్లో విజయం సాధించింది. ఇలాంటి వ్యూహాలతో బిజెపి 2014 సాధారణ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ లోని మొత్తం 84 సీట్లకు గాను 44 సీట్లను గెలుచుకుంది.

దళిత ముస్లిం సమస్య

ఇస్లాం మతాన్ని స్వీకరించిన దళితులకు, రిజర్వేషన్లు కల్పించాలా, వద్దా అన్న మరో చర్చ ప్రాధాన్యతను సంతరించుకున్నది. "దళిత ముస్లింలు" రెండు రకాల ఆగ్రహాన్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. ముస్లింలుగా వారు మతపరమైన హింసను ఎదుర్కొంటున్నారు. దళితులుగా రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. 'ఇస్లాంలో కుల వ్యవస్థ ఉండదు, అందరూ సమానమే అని విశ్వసిస్తారు కాబట్టి వారికి రిజర్వేషన్లను ఎందుకు కల్పించాల'ని అనేకమంది దళిత రచయితలు, మేధావులు వాదిస్తున్నారు. ఖురాన్‌లో కుల వ్యవస్థను అనుమతించలేదని కూడా వారు అంటున్నారు. ప్రముఖ దళిత మేధావులైన దిలీప్ మండల్, సూరజ్ యెంగ్డేలు ముస్లిం దళితులకు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారు. ఇస్లాం పవిత్ర గ్రంథాల ప్రకారం, ఇస్లాంలో కుల వ్యవస్థ లేదు కాబట్టి రిజర్వేషన్ల వర్తింపులో దళిత ముస్లింలను పరిగణలోకి తీసుకోకూడదని వారు వాదిస్తున్నారు. మత గ్రంథాలు చదవడం ద్వారా సమాజాలు నడవవు. సమాజంలోని ఉన్నత వర్గాలు అనేక కారణాలతో అణగారిన వర్గాల స్థితిని నిర్ధారిస్తాయి. ఆ వాస్తవం గుర్తించలేకపోవడమే వారి వాదనలో ఉన్న లోపం.

దక్షిణాసియా సమాజాలలో కులం అనేది అన్నిటినీ మించిన వాస్తవం. దీనికి ముస్లింలు కూడా మినహాయింపు కాదు. ముస్లింలకు ఆధునిక విద్యనందించే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు ప్రారంభించినపుడు కూడా, అందులోని నిమ్న కులాల వృత్తికి ఎలాంటి ఆధునిక విద్య అవసరం లేదనే వాదన వచ్చింది. ఆ వాదనతోనే ఆధునిక విద్యను అందించడంలో వారిని పరిగణలోకి తీసుకోలేదు.

కనుక మిగిలిన దళితులెంత దళితులో...ముస్లిం దళితులు కూడా అంతే. నిర్ణయాత్మకమైన కనీస సానుకూల చర్యల నుండి దళిత ముస్లింలను దూరం చేయడమంటే జనాభాలో ఒక పెద్ద వర్గానికి అన్యాయం చేసినట్టే. అసలు సమస్య ఏమంటే, కేకును ఎక్కువ మంది అడిగినప్పుడు, దాన్ని మరింత పెద్దదిగా చేయాల్సి ఉంటుంది. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ, ఎస్సీ రిజర్వేషన్లను గణనీయంగా తగ్గిస్తున్నది, కాబట్టి సమస్య ఇక్కడే ఉంది. ముస్లింల ఎన్నికల రిజర్వేషన్లు సంబంధించినంతవరకు, ఎన్నికల రంగంలో ముస్లింల ప్రాతినిధ్యం ఇప్పటికే చాలా తక్కువ స్థాయికి, అంటే జనాభాలో వారి ప్రాతినిధ్యం కంటే చాలా తక్కువ స్థాయికి పడిపోయింది. దళిత ముస్లింలకు రిజర్వేషన్లు, ఎన్నికల్లో ముస్లిం రిజర్వేషన్లపై ప్రభావం చూపుతాయని, వారి ఎన్నికల నిబంధనల అవసరాల్ని కూడా పెంచుతాయని కొందరు మేధావులు వాదిస్తున్నారు. దళిత ముస్లింలకు రిజర్వేషన్లు విస్తరించే సందర్భంలో ఎన్నికలకు సంబంధించిన ఈ వాదనను పరిగణలోకి తీసుకోకూడదు.

(వ్యాసకర్త ఐఐటి మాజీ ప్రొఫెసర్, సామాజిక కార్యకర్త)
('ద వైర్' సౌజన్యంతో)

రోడ్‌మ్యాప్ దారెటు?

విమర్శ

కె. లోకనాథం

ఉత్తరాంధ్రకు ఇటీవల నాయకుల తాకిడి ఎక్కువయింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు సాగు నీటి ప్రాజెక్టుల పేరున యుద్ధభేరి పర్యటన చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అక్టోబరు నుండి విశాఖపట్నం మకాం మార్చేస్తారని ప్రకటించారు. వీరందరూ చేస్తున్నది ఉత్తరాంధ్ర అభివృద్ధికేనని ప్రకటించుకుంటూ, ఒకరినొకరు పరస్పరం తీవ్ర స్థాయిలో విమర్శించుకుంటున్నారు. ఉత్తరాంధ్రకు మీరు ద్రోహం చేశారంటే మీరు చేశారని, మేమే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారు. ఎవరి గురించి వారు చెప్పుకోవడాన్ని చూసి ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఇతరులను విమర్శించడం కూడా వింతేమీ కాదు. కానీ, చాలా ఆశ్చర్యకరమైనది, అభ్యంతరకరమైనది, ప్రమాదకరమైనది ఏమిటంటే, వీరెవరూ రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేస్తున్న కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పల్లెత్తుమాట కూడా అనకపోవడం.

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్నీ కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయలేదు. ఉత్తరాంధ్ర, రాయలసీమల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలను అటకెక్కించేసింది. గిరిజన యూనివర్సిటీ నిర్మాణమే ఇంకా ప్రారంభం కాలేదు. పెట్రో యూనివర్సిటీ పిట్ట గోడలు కూడా లేపలేదు. రైల్వే జోన్ అయితే కేవలం ప్రకటనలకే పరిమితమయింది. విశాఖ మెట్రో రైల్ మాటే మరిచారు. ఇక రాష్ట్రంలో పోలవరం నిర్మాణం, పునరావాసం ఒక ప్రహసనమే. కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగరాజపట్నం పోర్టు సాధ్యం కాదని మోడీ ప్రభుత్వం తెగేసి చెప్పేసింది. రాజధానిపై నాటకాలాడుతోంది. అయినా ఉత్తరాంధ్రను, రాష్ట్రాన్ని తామే అభివృద్ధి చేయగలమని పోటీ పడుతున్న ఈ మూడు పార్టీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ ద్రోహం ఎందుకు కనపడలేదో సామాన్యులకు అర్థం కాని అంశమే. వీరి ఉపన్యాసాలలో కానీ, ప్రకటనలలో కానీ దుర్భిణీ వేసి చూసినా రాష్ట్రానికి ఇంత అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒక చిన్న విమర్శ కూడా కనపడదు, వినపడదు. వీరి దాసోహం ఎంతవరకు దారి తీసిదంటే, తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంటును అమ్మేస్తామని మోడీ ప్రభుత్వం నిర్ణయించినా, తమలో తాము కలహించుకోవడమే తప్ప వీరెవరూ కిమ్మనడం లేదు.



> **నేడు రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలూ, ఒక పక్క వారిలో వారు కలహించుకుంటూ, మరో పక్క అసలు నేరస్తులయిన మోడీ ప్రభుత్వానికి దాసోహమవడం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేయడమే. దీనితో పిల్లుల తగవును కోతి తీర్చి, రొట్టెంతా తినేసినట్లు, మొత్తం రాష్ట్రాన్ని మింగేయాలని గోతి కాడ నక్కలా బిజెపి కాసుకు కూర్చుంది. అందులో భాగంగానే మోడీ మిత్రుడైన అదానీకి రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా ఇచ్చేసి మొత్తం గంగవరం పోర్టును అప్పజెప్పారు. అదానీకి చెందిన వ్యక్తిని రాజ్యసభకు కూడా పంపించారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూ, తానే ఏదో అభివృద్ధి చేసేస్తున్నట్లు నిస్సిగ్గుగా అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతూ బలపడాలని బిజెపి చూస్తోంది.**

జగన్ ప్రభుత్వం, మోడీ ప్రభుత్వానికి సాష్టాంగపడిపోయింది. చివరికి ప్రతిపక్షాలన్నీ కలిసి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని కూడా వ్యతిరేకించి, మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా నిలిచింది. రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట కూడా అనకపోవడం ఏ విధంగా రాష్ట్ర ప్రయోజనాలకు లాభమో వారికే తెలియాలి. మన పొరుగు రాష్ట్రాలయిన తెలంగాణ, తమిళనాడు లోని అధికార పార్టీలు అవిశ్వాస తీర్మానం అవకాశాన్ని వినియోగించుకుని, ఆయా రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాలతో మోడీ ప్రభుత్వాన్ని బోనులో నుంచో పెట్టాయి. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవడం, రాష్ట్రానికి వారు చేస్తున్న ద్రోహంలో భాగస్వాములవడం తప్ప మరొకటి కాదు.

యుద్ధభేరి పేరున బయలుదేరిన చంద్రబాబు రాష్ట్ర విభజన తరువాత ఉత్తరాంధ్ర నీటి ప్రాజక్టులు ఎన్ని పూర్తి చేశారు? తోటపల్లి తానే పూర్తి చేశానని అవాస్తవాలు, గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ, వాస్తవంగా 2003లో దాని శంకుస్థాపన, 2015లో దాని ప్రారంభం తప్ప వేరేమీ చేయలేదు. 2004, 2014 మధ్య నిర్మాణం జరిగింది. ఇప్పటికి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం వుంది. అంటే వీరు అధికారంలో లేని కాలంలోనే దీని పనంతా జరిగింది. అయితే, శంకుస్థాపన, ప్రారంభం చేయడం ఈయనకు కలిసొచ్చిన అంశం. ఉత్తరాంధ్రకు జీవనాడి అని చెప్పుకునే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజక్టుకు 2009లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు శంకుస్థాపన చేయగా, 2014లో వీరి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత, ఇది ఆచరణ సాధ్యం కాదని తెలిపి అటకెక్కించేయాలని చూశారు. ఈ ప్రాంత ప్రజల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ఎన్నికల ముందు 2018లో మరోసారి శంకుస్థాపన చేయడం తప్ప, వీరు చేసిందేమీ లేదు. వంశధార, నాగావళి అనుసంధానం వంటి ప్రకటనలే తప్ప ఆచరణలో ఆ అయిదేళ్లలో ఒరిగిందేమీ లేదు. వంశధార నిర్వాసితుల సమస్యలు నేటికీ కూడా అపరిష్కృతంగానే వున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు, జూట్‌మిల్లులు, చిన్న పరిశ్రమలు అనేకం వున్నప్పటికీ వాటి గురించి పట్టలేదు. శ్రీకాకుళం ఉద్దానంలో కిడ్నీ వ్యాధులతో ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదు. తిరిగి, విభజన చట్టాన్ని అమలు చేయకుండా ద్రోహం చేసిన ఆ మోడీ ప్రభుత్వాన్నే భుజాన మోశారు. చివరలో ఎన్నికల ముందు ఏవో కొంగ జపాలు చేసినా అప్పటికే జరగవలసిన అన్యాయం జరిగిపోయింది.

అన్యాయాన్ని ప్రశ్నించడమే తన లక్ష్యమని బయలు దేరిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఎందుకో ఈ అన్యాయాన్ని ప్రశ్నించడాన్ని మాత్రం ఆపేశారు. తాజాగా ఈ నెల 10వ తేదీన విశాఖపట్నంలో జరిగిన సభలో విశాఖకు, ఉత్తరాంధ్రకు ఇంత ద్రోహం చేస్తున్న బిజెపి గురించి, తన గంట ఉపన్యాసంలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. పైగా తనకు మోడీతోనూ, అమిత్ షాతోనూ మంచి సంబంధాలున్నాయని గొప్పగా చెప్పుకున్నారు. మరి అలాంటప్పుడు, తన పలుకుబడిని ఉపయోగించి, స్టీల్ ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చేయవచ్చు కదా! ఎవరు ఆపేరు? ఎందుకు చేయడం లేదు? విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు వెంటనే చేపట్టేలా చూడవచ్చు కదా! రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకపడ్డ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, చట్ట ప్రకారం వివిధ సంస్థల నిర్మాణం చేపట్టకపోతే ఉరుకునేది లేదని గట్టిగా చెప్పొచ్చు కదా! ఇవేవీ చేయకుండా తిరిగి ద్రోహం చేస్తున్న ఆ బిజెపి చంక ఎక్కడం ఏ రకంగా రాష్ట్రానికి మేలు చేస్తుందో అర్థం చేసుకోలేని అమాయకులా ప్రజలు? మోడీ ప్రభుత్వం ఇచ్చిన రోడ్ మ్యాపుతో ముందుకు పోవడం అంటే రాష్ట్రానికి మరింత అన్యాయం చేయడమే. దీనికేనా జనసేనాని ఉన్నది. రాష్ట్రాభివృద్ధి సాధించడమా? మోడీకి సేవ చేయడమా? వీరి రోడ్ మ్యాపు రూట్ ఎటు అన్నది స్పష్టంగా తెలుస్తూనే ఉంది.

నేడు రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలూ, ఒక పక్క వారిలో వారు కలహించుకుంటూ, మరో పక్క అసలు నేరస్తులయిన మోడీ ప్రభుత్వానికి దాసోహమవడం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేయడమే. దీనితో పిల్లుల తగవును కోతి తీర్చి, రొట్టెంతా తినేసినట్లు, మొత్తం రాష్ట్రాన్ని మింగేయాలని గోతి కాడ నక్కలా బిజెపి కాసుకు కూర్చుంది. అందులో భాగంగానే మోడీ మిత్రుడైన అదానీకి రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా ఇచ్చేసి మొత్తం గంగవరం పోర్టును అప్పజెప్పారు. అదానీకి చెందిన వ్యక్తిని రాజ్యసభకు కూడా పంపించారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూ, తానే ఏదో అభివృద్ధి చేసేస్తున్నట్లు నిస్సిగ్గుగా అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతూ బలపడాలని బిజెపి చూస్తోంది. రామతీర్థాలు, అంతర్వేది, గుంటూరు, తిరుపతి వంటి అనేక సందర్భాలలో అవకాశం దొరికినప్పుడల్లా తన మతోన్మాద విధానంతో ముందుకు వస్తోంది. దీనికి ఈ పార్టీలే అవకాశం కలిస్తున్నాయి. మరే రాష్ట్రంలోనూ లేని మన రాష్ట్రంలోనే ఉన్న ఈ ప్రత్యేక పరిస్థితిని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకునేలా చైతన్యవంతులను చేయవలసిన అవసరం, బాధ్యత నేడు విద్యావంతులు, అభివృద్ధి కాముకులపైనే ఉంది.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

★

కవిత్వం

మౌనమూ నేరమే!

కృతజ్ఞతలు,
ఓ మౌన మునుల్లారా కృతజ్ఞతలు.
నీతి లేని, భీతి అసలే లేని మీ రాజు
విద్వేషాలు రెచ్చగొడుతూ,
తరతరాల చరిత మటుమాయం
చేయడానికి
కంకణం కట్టుకున్న భస్మాసురుడై
మీ వారసత్వ సంపదపై
ఖడ్గమృగంలా పదే పదే దాడిచేస్తూ
ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నా,
మీ రాజ్యం ఏమైపోతున్నా,
స్పందన కరువై
గుటకలు మింగుతూ,
పెదాలు తడుపుకుంటూ,
సొల్లు కబుర్లు చెప్పుకుంటూ
బండరాళ్లలా పడి ఉన్న
మీకు కృతజ్ఞతలు.

మీ మౌనమే వాడి దౌర్జన్యం.
మీ ప్రేక్షకత్వమే వాడి అరాచకత్వం.
మౌన ప్రేక్షకులే నిజమైన ద్రోహులు.
చేవచచ్చిన మిమ్మల్ని చూసి
రాజ్యం సిగ్గుపడుతోంది.

మీరందరూ కాండ్రించి
వాడి మొహాన ఉమ్మేస్తే చాలదా
వాడు కొట్టుకు పోవడానికి.

కాపాడాలి నా రాజ్యాన్ని
మీలాంటి మౌన మునుల నుంచి.

- వేమూరి శ్రీనివాస్
సెల్:9912128967
తాడేపల్లిగూడెం

ఆసియా కప్‌కు బంగ్లాదేశ్ కెప్టెన్‌గా షకీబ్

ఢాకా: ఆసియాకప్‌కు బంగ్లాదేశ్ కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ షకీబుల్-హసన్ ఎంపికయ్యాడు. ఈమేరకు బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు(బిసిబి) శుక్రవారం ఓ ప్రకటనలో ఆసియాకప్, వన్డే ప్రపంచకప్‌లకు షకీబ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు వెల్లడించింది. వైస్ కెప్టెన్ లిట్టన్ దాస్, మెహిదీ హసన్ మిరాజ్ లలో పేర్లు పరిశీలనకు వచ్చినా.. సెలెక్టర్లు అనుభవజ్ఞుడైన షకీబ్‌వైపు మొగ్గుచూపారు.

ఉభయ సభల్లో 21 బిల్లులు ఆమోదం

ముగిసిన పార్లమెంట్

పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ వద్ద ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. జూలై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు 23 రోజుల పాటు 17 సిట్టింగ్‌లు నిర్వహించి శుక్రవారం ముగిశాయి. లోక్‌సభలో 15 బిల్లులు రాజ్యసభలో ఐదు బిల్లులు ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 20 బిల్లులు, రాజ్యసభలో 23 బిల్లులు ఆమోదం పొందాయి. ఈ సమావేశాల్లో ఉభయ సభల్లో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. ఉభయ సభల్లో ఒక్కో బిల్లును ఉపసంహరించుకున్నారు. ఢిల్లీ బిల్లు, అటవీ సంరక్షణ బిల్లు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, సినిమాటోగ్రాఫ్ బిల్లు, మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ బిల్లు, జీవ వైవిధ్య బిల్లు, ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ బిల్లు, జనవిశ్వాస్ బిల్లు, జనన, మర ణాల నమోదు బిల్లు, మధ్యవర్తిత్వ బిల్లు తదితర బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం పొందాయి. లోక్ సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై 20 గంటల పాటు చర్చ జరిగింది. మొత్తం ఏడుగురు మంత్రు లతో సహా 58 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నా రు. మూజువాణి ఓటుతో ఈతీర్మానాన్ని సభ తిరస్క రించింది. లోక్‌సభ కార్యకలాపాలు 44 శాతం జరగ గా, రాజ్యసభ కార్యకలాపాలు 63 శాతం జరిగాయి.

ఆప్ ఎంపి రాఘవ్ చద్దా సస్పెన్షన్

రాజ్యసభ ప్రారంభం కాగానే పదవీ విరమణ చేయనున్న గుజరాత్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు సభ జరిగింది. రాజ్యసభ నుంచి ఆప్ ఎంపి రాఘవ్ చద్దాను సస్పెండ్ చేశారు. ఆయనను సస్పెండ్ చేయాలని సభా నాయకుడు, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తీర్మానం ప్రవేశపెట్టారు. దాన్ని సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌పై వచ్చిన ఫిర్యాదులపై ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకునే వరకు ఆయన సస్పెన్షన్ వ్యవధిని పొడిగించారు.

శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల తరువాత లోక్‌సభ సమావేశాలను ప్రతిపక్షాలు బహిష్కరించాయి. కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన 23 పార్టీలు, 142 మంది ఎంపిలు లోక్‌సభ కార్యక్రమాలను బహిష్కరిం చారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆతిథ్యాన్ని కూడా తిరస్కరించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్ రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపిలు లేఖ రాశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. సస్పెన్షన్ రద్దు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, మల్లి కార్జున ఖర్గే తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని ఖర్గే విమర్శించారు.

ఎంపిలను సస్పెండ్ చేస్తున్నా రని, గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నా రు. సస్పెన్షన్ తరువాత పార్లమెంటరీ కమిటీ సమావేశాలకు సభ్యులు హాజరుకాకుండా ప్రివిలేజ్ కమిటీకి పంపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చట్ట విరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు పోరాడుతూనే ఉంటాయన్నారు.

బహిరంగ నోటీసుల అమలుపై స్టే

మార్గదర్శికి ఊరట

ప్రజాశక్తి- అమరావతి

మార్గదర్శి చిట్ గ్రూపుల మూసివేత నిమిత్తం అభ్యంతరాలను ఆహ్వానిస్తూ చిట్ రిజిస్ట్రార్లు జారీ చేసిన బహిరంగ నోటీసుల అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని చిట్ గ్రూపుల మూసివేత ఉత్తర్వులను సవాలు చేస్తూ చందాదారులు వేసిన పిటీషన్లపై శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి చర్యలేవైనా తీసుకుంటే అది చందాదారులకు నష్టం కలిగిస్తుందని, దాని ప్రభావం మార్గదర్శి పైకూడా కూడా ఉంటుందని స్పష్టం చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, చిట్ రిజిస్ట్రార్లను ఆదేశించి, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ నైనాల జయసూర్య శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్‌లో పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపు జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన చిట్ రిజిస్ట్రార్లు చిట్ గ్రూపుల మూసివేతకు అభ్యంతరాలను ఆహ్వానిస్తూ ఇటీవల బహిరంగ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ మార్గదర్శి యాజమాన్యం హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసింది.

14 వరకూ అరెస్ట్ చేయొద్దు

టిడిపి నేతల బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ముదివీడు కేసుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులిద్దరినీ ఈ నెల 14 వరకూ అరెస్టు చేయొద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపై దాడికి కారణమయ్యారని అన్నమయ్య జిల్లా ముదివీడు పోలీస్ స్టేషన్లో నమోదైన వేర్వేరు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి సీనియర్ నేతలు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ రావు రఘునందన్ రావు శుక్రవారం విచారణ జరిపారు. తదుపరి విచారణ సోమవారం చేపడతామని, అప్పటివరకు వారిద్దరినీ అరెస్టు చేయవద్దని న్యాయమూర్తి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అదనపు జనరల్ పి.సుధాకర్‌రెడ్డి వాదిస్తూ, ఇరువురిపై ఉన్న పోలీస్ కేసుల వివరాలు అందజేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 14కి వాయిదా పడింది.

బోయినపల్లి అభిషేక్ బెయిల్ పిటిషన్ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం విధానం కేసులో తిహార్ జైలులో ఉన్న బోయినపల్లి అభిషేక్ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు అక్టోబరు నెలకు వాయిదా వేసింది. ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు బెయిల్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. అభిషేక్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. అభిషేక్ తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నందున బెయిల్ మంజూరు చేయాలని కోరారు. దానికి ఇడి తరపు న్యాయవాది జోహైబ్ హొస్సేన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అభిషేక్ తల్లి కాదు అత్త (మదర్ ఇన్ లా) ఆసుపత్రిలో ఉన్నారని తెలిపారు. బంధువులు ఆసుపత్రిలో ఉన్నారంటూ బెయిల్ కోరడం ఇటీవల ఓ ధోరణిగా మారిందన్నారు. ఈ కేసుకు సంబంధించినదే మరో పిటిషన్ ఉన్నందున దానికి ఈ పిటిషన్ జత చేయాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. అందుకు ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ఆ కేసును పరిశీలిస్తామని ధర్మాసనం పేర్కొంది. అనంతరం బెయిల్ పిటిషన్‌పై వైఖరి తెలియజేయలంటూ ఇడికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఇడి దాఖలు చేసే కౌంటర్‌పై రిజాయిండర్ దాఖలుకు అభిషేక్‌కు మూడు వారాల సమయం ఇచ్చింది. అనంతరం కేసు విచారణను అక్టోబరు నెలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఇడికి జారీ చేసిన నోటీసులను ఆ సంస్థ తరపు న్యాయవాదులు అక్కడే స్వీకరించారు.

ప్రాజెక్టుల్లోకి నీటి చేరిక అంతంతే..

శ్రీశైలంలో విద్యుత్‌తో 42వేల క్యూసెక్కులు దిగువకు
పోతిరెడ్డిపాడు నుంచి ఎట్టకేలకు 12వేల క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆగస్ట్ నెలలోకి వచ్చినా గోదావరి పరివాహ ప్రాంతంలో మినహా మిగిలిన ప్రాంతాల్లో నీటి లభ్యత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సాధారణంగా ఆగస్ట్ నాటికి కృష్ణానదిపై రాష్ట్రానికి ఎగువన వున్న అన్ని ప్రాజెక్టుల్లోకి నీరు చేరి దిగువకు వరద వచ్చేది. ఈ ఏడాది ఎగువన ఆల్మట్టి మినహా కృష్ణానది, దాని ఉపనదులు అయిన తుంగభద్ర, ఉజ్జయిని ప్రాజెక్టుల్లో ఇప్పటికీ పూర్తిస్థాయిలో నీరు రాని పరిస్థితి వుంది. దీంతో రాష్ట్రంలో మొదటి ప్రాజెక్టు అయినా శ్రీశైలం నీటిమట్టం నిరాశాజనకంగా తయారైంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి నీరు రాకపోయినా, ఆలస్యం అయినా రాయలసీమ జిల్లాల్లోని హంద్రీనీవా సుజల స్రవంతి, కెసి కెనాల్, ఎస్‌ఆర్‌బిసి, తెలుగుగంగల కింద ఆయకట్టుకు ముప్పు ఏర్పడే అవకాశం వుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట కాల్వలకు నీటి విడుదల ఆలస్యమైతే ఖరీఫ్ దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 865 అడుగుల వద్ద వుంది. సామర్ధ్యం 215 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 122 టిఎంసిలుగా వుంది. శ్రీశైలంలోకి ఇన్‌ఫ్లోస్ 40,958 వుంటే సాగునీటిని విస్మరించి 42వేల క్యూసెక్కులను విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు వదులుతున్నారు. శ్రీశైలంలోకి తుంగభద్ర, భీమా నదుల నుండి ఇప్పుడిప్పుడే నీరు వచ్చే పరిస్థితి లేదని కృష్ణా నుండి రావాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యం 105 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 82 టిఎంసిలకే పరిమితమైంది. తుంగభద్రలోకి 11,232 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోంది. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్‌కు వుండే పంటకాల్వలకు నీరు విడుదల చేయడంతో ఇపుడున్న ఇన్‌ఫ్లోస్‌తో తుంగభద్ర డ్యామ్‌ను దాటుకుని వరద కిందికి రావడం అనుమానమేనని అధికారులు చెబుతున్నారు. అలాగే భీమా నదిపై వున్న ఉజ్జయిని డ్యామ్ సామర్ధ్యం 117 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 64.6 టిఎంసిలు మాత్రమే వున్నాయి. అలాగే అల్మట్టి డ్యామ్ పూర్తిసామర్ధ్యం 129.7 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 115 టిఎంసిల నీరు వుంది. కీలకమైన ఆల్మట్టి డ్యామ్‌లోకి ప్రవాహం 15వేల క్యూసెక్కులకు పడిపోయింది. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9.66 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 8.16 టిఎంసిలు వుంది. జూరాల సామర్థ్యం తక్కువ కావడంతో భీమా, కృష్ణానది నుండి వచ్చే వరదను వచ్చింది వచ్చినట్లుగా శ్రీశైలంలోకి వదులుతున్నారు. శ్రీశైలంలోకి వచ్చే వరద ప్రవాహం క్రమేణా తగ్గుతుండటం పట్ల నీటిపారుదలశాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం తర్వాత మరో పెద్ద ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌లో ఆగస్ట్ నాటికి కూడా డెడ్‌స్టోరేజ్ మట్టానికి మించి నీరు చేరకపోవడం ఆందోళన కల్గించే అంశం. నాగార్జున సాగర్ సామర్ధ్యం 312 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 142 టిఎంసిలు మాత్రమే వున్నాయి. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ నుండి నాగార్జున సాగర్‌లోకి 12,804 క్యూసెక్కులు వస్తోంది. పులిచింతల రిజర్వాయర్ సామర్థ్యం 45.77 టిఎంసిలకు గాను 31.48 టిఎంసిలు ఉన్నాయి. కృష్ణా డెల్టాకు సాగునీరు అందించే ప్రకాశం బ్యారేజి వద్ద ప్రవాహం నిలిచిపోవడంతో పట్టిసీమ నుండి గోదావరి నీటిని వదులుతున్నారు. తెలుగుగంగకు సాగునీటిని అందించే వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సామర్థ్యం 16.95 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 1.67 టిఎంసిలు మాత్రమే వుంది. పెన్నా నదిపై వున్న సోమశిల ప్రాజెక్టు సామర్థ్యం 78 టిఎంసిలు కాగా, 24.25 టిఎంసిలు, కండలేరు రిజర్వాయర్ సామర్థ్యం 68 టిఎంసిలకు గాను 17.27 టిఎంసిలు మాత్రమే వున్నాయి. రాష్ట్రంలో సాగు నీటికి సంబంధించిన ప్రాజెక్టులలో గోదావరి డెల్టా మినహా మరే ప్రాజెక్టులోకి సాగునీటి అందించేలా వరద ప్రవాహం లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

పోతిరెడ్డిపాడు నుంచి 12వేల క్యూసెక్కులు విడుదల

రాయలసీమ జిల్లాలోని తెలుగుగంగ, ఎస్‌ఆర్‌బిసి, కెసి కెనాల్‌కు సాగునీటిని అందించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శుక్రవారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 12 వేల క్యూసెక్కులను దిగువకు వదిలారు. హంద్రీనీవా సుజలస్రవంతికి సాగునీటిని అందించేందుకు ఇప్పటిదాకా నీటివిడుదలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులురాలేదని జలవనరులశాఖ అధికారులు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
భవదేవరపల్లి బ్రాంచ్ (13352) వార్డు నెం.2, బవదేవరపల్లి గ్రామం, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-521120. ☎ 9440905106

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ...

ADITYA BIRLA CAPITAL — ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
...
తేదీ: 12.08.2023
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
గణపేశ్వరం బ్రాంచ్ (13351) డోర్ నెం. 1/100ఎ, నాగాయలంక, గణపేశ్వరం, ఆంధ్రప్రదేశ్. ☎ 9440905114
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 09-08-2023
ప్రదేశం: గణపేశ్వరం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఏలూరు బ్రాంచ్, పాత బస్ స్టేషన్ ద్గర, యూరిడ్ర కాంప్లెక్స్, ఏలూరు. ప.గో॥ జిల్లా. ఫోన్: 08812-252075. ఇ-మెయిల్: iob0122@iob.in
స్వాధీనత ప్రకటన
అపెండిక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)
...
తేది: 09.08.2023
ప్రదేశం: ఏలూరు
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
నందిగామ మెయిన్ బ్రాంచి : మాదా వీధి, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521185

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, నందిగామ మెయిన్ బ్రాంచి, మాదా వీధి, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521185 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ గణేష్ ఏజెన్సీస్ / శ్రీ గుండ సాంబశివరావు / శ్రీ గుండ రమేష్** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 20,10,812.41/- (అక్షరాలా ఇరవై లక్షల పది వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 22-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 11-08-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 19,89,820.41/- (అక్షరాలా పంథొమ్మిది లక్షల ఎనభైతొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే)** (ఋణగ్రహీత రూ. 100000/- చెల్లించిన తరువాత) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

1) శ్రీ గుండ సాంబశివరావు గారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, పాత విజిటెబుల్ మార్కెట్, డి.నెం. 12-241/1 వద్ద 64.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి నివాస భవనం. **హద్దులు : తూర్పు :** శ్రీమతి ఎన్.లక్ష్మీ కాంతమ్మ గారికి చెందిన జాయింట్ కాంపౌండ్ వాల్, **దక్షిణం :** రాజావీధి / వీధి, **పడమర :** శ్రీ ఎన్. సత్యనారాయణ గారికి చెందిన కాంపౌండ్ గోడ, **ఉత్తరం :** శ్రీ కురివిల్ల మారుతి వాసుదేవరావు గారి షాపు.

2) శ్రీ గుండ సాంబశివరావు గారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, పాత విజిటెబుల్ మార్కెట్, డి.నెం. 12-241/1 వద్ద 14.77 చ॥గ॥ల వీస్తీర్ణంలోని భూమి అందలి కమర్షియల్ షాపు. **హద్దులు : తూర్పు :** శ్రీ జనిమియ & శ్రీ నాగూల్‌మీరా గార్ల షాపు మరియు జాయింట్ కాపౌండ్ గోడ, **దక్షిణం :** రోడ్డు / బజారు, **పడమర :** శ్రీ షేక్ ఆలి సాహెబ్ గారి ఇల్లు, షాపు, జాయింట్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం :** శ్రీ భోజనపల్లి మోహన్‌రావు గారి షాపు మరియు జాయింట్ కాంపౌండ్ గోడ

తేది : 11-08-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : నందిగామ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. ఫోన్ : 0866-2474781 / 2481731. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699

స్వాధీనత ప్రకటన
(for immovable property) [(Rule 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి మరియు పూర్తి చెల్లింపు వరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా దిగువ వివరించిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు.
ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరాంచిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

నెం.	ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు	ఆస్తి వివరములు	డిమాండ్ నోటీసు తేది.	బకాయి మొత్తం	స్వాధీనత నోటీసు తేది.
1	శ్రీ అయ్యల తిరుమల సత్య వర ప్రసాద్ (అప్లికెంట్) మరియు శ్రీ సతీష్ సాగర్ అయ్యల (సహ అప్లికెంట్)	కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్. నెం. 121/6, డి.నెం. 5-18 వద్ద అవిభక్త వాటా 22.34 చ॥గ॥ల విస్తీర్ణంతో కలిపి మొత్తం 155.76 చ॥గ॥ల విస్తీర్ణంలో గల సంధ్య రెసిడెన్సీ నందు 560 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 150 చ॥అ॥ల కామన్ ఏరియా, 40 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జిఎఫ్-1. ఫ్లాట్‌కి **హద్దులు : తూర్పు :** సి. హెచ్. విజయలక్ష్మి గారి ఆస్తి, **పడమర :** పార్కింగ్, లిఫ్ట్ మరియు మెట్లు, **దక్షిణం :** కురిచేటి వెంకట రాధాకృష్ణ మూర్తి గారి ఆస్తి, **ఉత్తరం :** 6 అ॥ వెడల్పు గల బజారు. **స్థలమునకు హద్దులు : తూర్పు :** సి. హెచ్. లక్ష్మి, ఇతరుల ఆస్తి, **పడమర :** ఆకుల హరిబాబు గారి ఆస్తి, **దక్షిణం :** కురిచేటి వెంకట రాధాకృష్ణ మూర్తి గారి ఆస్తి, **ఉత్తరం :** 6 అ॥ వెడల్పు బజారు.	07-06-2023	రూ. 27,06,915/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల ఆరు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)	11-08-2023
2	శ్రీ వక్కలగడ్డ పిచ్చేశ్వరరావు (అప్లికెంట్) మరియు శ్రీమతి నాగమణి వక్కలగడ్డ (సహ అప్లికెంట్)	కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 87/2 వద్ద అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల విస్తీర్ణంతో కలిపి మొత్తం 387.2 చ॥గ॥ల విస్తీర్ణంలో గల శ్రీ లక్ష్మి రెసిడెన్సి నందు 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 100 చ॥అ॥ల కామన్ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మచ్చిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1కి మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మచ్చిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** శ్రీ సాయి రెసిడెన్సీ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి.	07-06-2023	రూ. 26,42,662- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల నలభై రెండు వేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)	11-08-2023

సురక్షితమైన ఆస్తులను రీడిమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలపై ఋణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు. ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజానీకం ఆస్తిపై వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు ప్రతి ఆస్తికి వ్యతిరేకంగా పేర్కొన్న మొత్తానికి CFHL యొక్క ఛార్జీతో పాటు దానిపై తదుపరి వడ్డీని రియలైజ్ అయ్యే తేదీ వరకు విధించబడతాయి. సం/-
తేది : 11-08-2023 — అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

IKF Finance Limited
IKF FINANCE
Regd. Off.: 40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010
Phone: 866+2474644, 2474633 Fax: 0866+2485755
Email: ikffinance@gmail.com Website: ikffinance.com

Standalone Financial Results for the Quarter Ended June 30, 2023

Rs. in Lakhs

	Particulars	Quarter Ended June 30, 2023 Reviewed	Quarter Ended March 31, 2023 (Audited) (Ref Note 7)	Quarter Ended June 30, 2022 Reviewed	Year Ended March 31, 2023 (Audited)
1	Revenue from operations				
	(a) Interest income	8857.09	8,536.17	6004.02	28,401.52
	(b) Fees and commission income	12.72	118.29	15.87	240.36
	Total revenue from operations	8,869.81	8,654.46	6,019.89	28,641.88
2	Other income	2.56	11.07	2.17	17.80
3	Total income (1 + 2)	8,872.37	8,665.53	6,022.06	28,659.68
4	Expenses				
	(a) Finance costs	4853.15	4,758.33	3063.82	15,402.63
	(b) Impairment on financial instruments	235.56	(227.36)	211.47	539.85
	(c) Employee benefits expenses	1614.93	1,321.69	825.78	4,297.44
	(d) Depreciation, amortization and impairment	69.48	71.16	63.61	264.23
	(e) Others expenses	439.59	438.65	288.86	1,424.80
	Total expenses	7,212.71	6,362.47	4,453.54	21,928.95
5	Profit before tax (3 - 4)	1,659.66	2,303.06	1,568.52	6,730.73
6	Tax expenses				
	(a) Current tax	550.64	379.77	418.66	1,461.47
	(b) Deferred tax	-123.66	202.66	-13.09	255.84
	(c) Adjustment of tax relating to earlier periods	-0.27	12.47	0.00	12.91
7	Net Profit for the period (5 - 6)	1,232.95	1,708.16	1,162.95	5,000.51
8	Other comprehensive income				
	(A) Items that will not be reclassified to profit or loss				
	(a) Remeasurements of the defined benefit plans	-10.41	6.94	14.50	13.18
	(b) Income tax relating to items that will not be reclassified to profit or loss	2.62	-1.75	-3.65	-3.32
9	Total Comprehensive Income (7 + 8)	1,225.16	1,713.35	1,173.80	5,010.37
10	Earnings per Share (Rs) (Face Value of Rs.10/- each)				
	- Basic (Not Annualised)	1.91	3.18	2.21	9.31
	- Diluted (Not Annualised)	1.91	3.18	2.21	9.31

Note:
1. The above is an extract of the detailed format of Quarter ended June 30,2023 financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter ended June 30, 2023 Financial results are available on the websites of the Stock Exchange(s) and the Company's Website www.ikffinance.com
2. The above financial results are reviewed and recommended by the Audit Committee and have been approved by the Board of Directors of the Company at their meeting held on August 11, 2023.
3. Previous period figures have been regrouped / reclassified wherever required.

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
Managing Director

Place : Hyderabad
Date : August 11, 2023

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డిగా గంధం చంద్రుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత కొంతకాలంగా పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న గంధం చంద్రుడు (2010 ఐఎఎస్ బ్యాచ్)ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డిగా ప్రభుత్వం నియమించింది. గత కొంతకాలంగా పోస్టింగ్ కోసం ఆయన వెయిటింగ్‌లో ఉన్నారు. ఆయన నియామకానికి సంబంధించి జిఒఆర్‌టి నెంబరు 1606ని శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసింది. ఆయన గతంలో గిరిజన సంక్షేమశాఖ కమిషనరుగా, అనంతపురం కలెక్టర్‌గా పనిచేశారు. జీఓ వెలువడిన వెంటనే ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డిగా పనిచేస్తున్న జెవి మురళి (2015 బ్యాచ్)ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఎమ్‌డిగా ప్రభుత్వం నియమించింది.

వాహనాల ద్వారా రేషన్ పంపిణీ ఆచరణీయం : కర్ణాటక మంత్రి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎమ్‌డియు వాహనాల ద్వారా రేషన్ సరుకులను లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్న విధానం ఆచరణీయమని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కెహెచ్ మునియప్ప పేర్కొన్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం శుక్రవారం విజయవాడ వచ్చిన ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుతో కలిసి గోడౌన్, ఎమ్‌డియు వాహనం, పంపిణీకి సిద్ధంగా ఉన్న రేషన్ సరుకులను మునియప్ప పరిశీలించారు. రాయలసీమ జిల్లాల్లో పంపిణీ చేస్తున్న రాగులు, జొన్నలను కూడా మంత్రి పరిశీలించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కర్ణాటక మంత్రి అభినందించారు. రేషన్ సరుకుల్లో, మధ్యాహ్న భోజనంలో ఫోర్టిఫైడ్ బియ్యం అందించడంతో లబ్ధిదారులకు పుష్కలంగా పోషకాహారం అందుతుందని చెప్పారు. బాలింతలు, గర్భిణులు ఫోర్టిఫైడ్ బియ్యం తీసుకోవడం వల్ల రక్తహీనత తదితర వ్యాధులు దరిచేరవన్నారు. రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న గోధుమపిండి, సరుకుల నాణ్యత మెరుగ్గా ఉందన్నారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న విధానంపై మంత్రి కారుమూరిని మునియప్ప అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనరు హెచ్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

విద్యార్థినులు, మహిళల ర్యాలీ, మానవహారం

ప్రజాశక్తి- ఏలూరు అర్బన్

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాలేజీ విద్యార్థినులు, మహిళలు ఏలూరులో శుక్రవారం ర్యాలీ, ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే మణిపూర్‌లో జరిగిన ఘటనలపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ, మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రకటనలు దోషులను సమర్థించే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఘటన జరిగిన మూడు నెలల తరువాత స్పందించిన మోడీ... కుకి తెగకు చెందిన క్రైస్తవులపై మత హింసకు పాల్పడిన దోషుల గురించి ఒక్క మాటైనా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ వ్యాఖ్యానించడం చూస్తే మహిళల పట్ల బిజెపికి ఉన్న చులకన భావాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, హింసలేని సమాజాన్ని నిర్మించడానికి అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు ముందుకు రావాలని కోరారు. సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ దేశంలో మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. భారత రిఫార్మ్స్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను ఎదుర్కోవడానికి మహిళలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. ఐద్వా జిల్లా కన్వీనర్ పి.హైమావతి, నగర కార్యదర్శి పి.వెంకటరమణ, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం నాయకులు శారద తదితరులు పాల్గొన్నారు.

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, మహిళలు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉక్కు ప్రయివేటీకరణను ఆపొచ్చుగా !

- పవన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

'కేంద్రం వద్ద అంత పలుకుబడి ఉండుంటే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను పవన్ కల్యాణ్ ఆపేసి ఉండాలిగా.. కానీ అలా ఎందుకు చేయడం లేదు' అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ.. వారాహి యాత్రలో పవన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. అసూయతో అసత్యాలు మాట్లాడుతున్నారని, చంద్రబాబు మాత్రమే అధికారంలో ఉండాలని ఆయన కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. జనసేనకు ఓ సిద్ధాంతమంటూ ఏదీ లేదని, ఒక్కో ఎన్నికల్లో ఒక్కో పార్టీతో పొత్తు పెట్టుకుంటూ.. ప్రస్తుతం బిజెపితో సంసారం, టిడిపితో సహజీవనం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేస్తున్న వలంటీర్ వ్యవస్థపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. టిడిపి హయాంలో గంజాయి రవాణా జరుగుతున్నట్టు అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడినప్పుడు పవన్ ఏం చేశారని, గత ప్రభుత్వ హయాంలో టిడిపి నేతల భూ కబ్జాలు ఆయనకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. జగన్‌పై కేంద్రానికి కాదు రష్యాలోని పుతిన్‌కు చెప్పుకో అని ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డిని తిట్టడమేగానీ ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పవన్ ఫక్తు రాజకీయ వ్యాపారి అని విమర్శించారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

తుంగభద్ర హెచ్‌ఎల్‌సి కాలువకు గండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్ (అనంతపురం)

తుంగభద్ర హెచ్ఎల్‌సి కాలువకు గండిపడింది. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండల పరిధిలోని నాగలాపురం సమీపంలో 113వ కిలో మీటర్ వద్ద గురువారం రాత్రి కాలువ కోతకు గురైంది. దీంతో భారీగా నీరు వృథాగా అయింది. ప్రధాన కాలువపై గస్తీ తిరుగుతున్న లస్కర్లు గుర్తించి నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. తుంగభద్ర జలాశయం అధికారులకు సమాచారం ఇచ్చి నీటి ప్రవాహాన్ని తగ్గించారు. రాత్రికిరాత్రే గండిని అధికారులు మట్టితో పూడ్చివేశారు. గండి చుట్టూ పెద్ద ఇసుక సంచులను ఏర్పాటు చేశారు. గండిని త్వరగా గుర్తించి దానిని తక్కువ సమయంలోనే పూడ్చివేయడం వల్ల నీటి వృథాను చాలా వరకు తగ్గించామని హెచ్ఎల్‌సి కణేకల్లు ఎడి మద్దిలేటి తెలిపారు.

సిపిఎం నాయకుల పరిశీలన

తుంగభద్ర హెచ్ఎల్‌సి కాలువకు గండిపడిన ప్రాంతాన్ని సిపిఎం నాయకులు ఆ ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించి అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ హెచ్ఎల్‌సి కాలువ ఆధునీకరణపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అనంతపురం జిల్లాకు ప్రధాన సాగునీటి వనరు అయిన తుంగభద్ర నీటిని కాపాడుకోలేని పరిస్థితిలో జిల్లా ప్రజాప్రతినిధులు ఉండడం విచారకరమని అన్నారు. తక్షణం హెచ్ఎల్‌సి కాలువను పూర్తి స్థాయిలో ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.

కాలువకు గండిపడడంతో వృథాగా బయటకు పోతున్న నీరు

దళిత ఎజెండాపై జాతీయ సదస్సు

- హైదరాబాద్ వేదికగా 26, 27 తేదీల్లో భేటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దళిత ఎజెండాపై జాతీయ సదస్సు ఈనెల 26, 27 తేదీల్లో హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్నామని దళిత, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఎపి, తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేపల్లి లక్ష్మయ్య (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్), రామచంద్ర డోమ్ (దళిత్ శోషణ్ ముక్తి మంచ్), బి. వెంకట్ (అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం), జిఎల్ గోరియా (భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్), విఎస్ నిర్మల్ (అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం), శ్రీరాం చౌదరి (ఆల్ ఇండియా అగ్రికల్చరల్ అండ్ రూరల్ లేబర్ అసోసియేషన్), కర్నైల్ సింగ్ ఇకోలోహ (ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ సభ), ధర్మేందర్ (ఆల్ ఇండియా అగ్రహరి కృషి శ్రామిక్ యూనియన్) తదితరులు మాట్లాడారు. హైదరాబాద్‌లోని టూరిస్ట్ ప్లాజాలో జరగనున్న సమ్మిట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు వంద దళిత, వ్యవసాయ కార్మిక సంఘాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. యుజిసి మాజీ చైర్మన్ సుఖదేయో థోరట్, ప్రముఖ సీనియర్ మాజీ ఐఎఎస్ అధికారి రాజశేఖర్‌ల నాయకత్వంలో దళిత ఎజెండా కీ నోట్ రూపొందించి జాతీయ కన్వెన్షన్ ముందు ఉంచనున్నారు.

దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా దళితులకు దక్కడం లేదు : బి. వెంకట్

దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా సాగు భూమి లేని నిరుపేదలుగా దళితులు ఉన్నారని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తెలిపారు. రాజ్యాంగంలో విద్య, ఉపాధి కల్పన కోసం పొందుపరిచిన రిజర్వేషన్లు అమలు కావడం లేదని అన్నారు. ప్రైవేటు రంగంలో రాజ్యాంగ హక్కుల మనుగడకే ప్రమాదం ఏర్పడిందన్నారు. నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దళితులపై పెద్ద ఎత్తున దాడులు పెరిగాయన్నారు. దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు, నగ్న ఊరేగింపులు పెరుగుతున్నా... వాటిని అడ్డుకొని, బాధితులకు రక్షణ కల్పించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్య, వైద్యం, తిండి, నివాసానికి ఇండ్లు, ఉపాధి వంటి అంశాలతోపాటు దళిత వాడల అభివద్ధి, గ్రామీణ ఉపాధి హామీ అమలు తీరు, పెరుగుతున్న వలసలు, కార్పొరేటీకరణ - భారత రాజ్యాంగంపై మతోన్మాదుల దాడి - పర్యవసానాలు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలు, పారిశ్రామికరంగ అభివద్ధిలో దళితుల పాత్ర, ప్రభుత్వ రంగాన్ని బిజెపి ధ్వంసం చేస్తున్న తీరు, దళితుల రాజ్యాంగ హక్కులు - పాలకుల దాడి, భూ సమస్య - చట్టాలు - భూసేకరణ, పునరావాసం, అంటరానితనం- కుల వివక్ష, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు రక్షణ చట్టం వంటి అంశాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం విశాల ఉద్యమాల రూపకల్పనకు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

సర్వీస్ ఇనామ్ భూముల గెజిట్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా సర్వీస్ ఇనామ్ భూములను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం తాజాగా శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ నెంబరు 922ని విడుదల చేసింది. ఇందుకు సంబంధించి గత నెల 19న జీఓ ఎంఎస్ నెంబరు 310ని విడుదల చేసిన సంగతి పాఠకులకు విధితమే. మతపరమైన, దేవాదాయశాఖకు సంబంధించిన ఇనామ్ భూములు, ,భూదాన్ కింద ఉన్నటువంటి ఛారిటీ భూములను క్రమబద్ధీకరణ నుంచి మినహాయించారు. ఈ ఉత్తర్వుల వల్ల క్షౌర వృత్తిదారులు, వడ్రంగి, కమ్మరి, రజక వృత్తిదారులు, కుమ్మరులు వంటి గ్రామాల్లో చేతి వృత్తులు చేసుకుంటూ జీవనం సాగించే వారికి లబ్ధి చేకూరుతుంది.

వెంకటరమణపల్లిలో ఉద్రిక్తత

- స్థల వివాదంలో ప్రత్యర్థులపై వైసిపి మద్దతుదారుడి దాడి
- కర్రలు, కత్తులు, బీరు బాటిళ్లతో స్వైర విహారం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వెంకటరమణపల్లిలో శుక్రవారం ఉదయం భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఓ స్థలం వివాదంలో టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య నెలకొన్న వివాదం భౌతికదాడులకు దారితీసింది. వైసిపి మద్దతుదారుడు ఏకంగా కర్ణాటక నుంచి మూడు వాహనాల్లో 15 మందిని రప్పించి కర్రలు, కత్తులు, బీరు బాటిళ్లతో విచక్షణా రహితంగా దాడి చేయించారు. ఈ దాడిలో ఒకే కుటుంబానికి చెందిన టిడిపి మద్దతుదారులు ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు...

గోరంట్ల మండల పరిధిలోని వెంకటరమణపల్లి గ్రామం సర్వే నెంబర్ 326-2లో రెండు సెంట్లలోని గ్రామకంఠం భూమిలో వడ్డె సోమశేఖర్, వడ్డె ఆదిమూర్తి... దిబ్బ (పశువుల పేడ)ను వేసుకున్నారు. దాదాపు 20 ఏళ్లుగా వీరి ఆధీనంలోనే ఈ స్థలం ఉంది. అయితే రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని 2007లో నేసే గంగమ్మ పేరుపై పట్టా ఇచ్చారు. తమ ఆధీనంలో ఉన్న స్థలం తమదే అంటూ వడ్డె సోమశేఖర్ కుటుంబ సభ్యులు గంగమ్మతో పలుమార్లు వాదనకు దిగారు. దీనిపై కోర్టు కేసు కూడా నడుస్తోంది. ఈ క్రమంలోనే గంగమ్మ ఈ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారుడు చౌడిరెడ్డికి 2022లో విక్రయించారు. స్థలాన్ని కొనుగోలు చేసిన ఆయన దానిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గత నెల 27న వడ్డె సోమశేఖర్, వడ్డె ఆదిమూర్తి కుటుంబ సభ్యులకు, చౌడిరెడ్డి కుటుంబ సభ్యులకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. అప్పట్లో ఇరుగ్రూపులపై పోలీసులు కేసు నమోదు చేసి, గ్రామంలో నాలుగు రోజుల పాటు పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

శుక్రవారం ఉదయం ఒక్కసారిగా దాడి

శుక్రవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో కర్ణాటకకు చెందిన దాదాపు 15 మంది వ్యక్తులు మూడు కార్లలో వెంకటరమణపల్లికి వచ్చి వడ్డె సోమశేఖర్, వడ్డె ఆదిరెడ్డి కుటుంబాలపై దాడికి తెగబడ్డారు. కర్రలు, బీరు బాటిళ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. దాదాపు రెండు గంటల పాటు గ్రామంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడిలో వడ్డె సోమశేఖర్, వడ్డె ఆదిమూర్తి, వడ్డె భాగ్యరాజు, వడ్డె రామచంద్రప్ప, వడ్డె చిన్న గంగులప్ప, వడ్డె రత్నమ్మ, వడ్డె లక్ష్మిదేవి, వడ్డె ఐశ్వర్య గాయపడ్డారు.

పోలీసు స్టేషన్ వద్ద బాధితుల బంధువుల ఆందోళన

గాయపడిన కుటుంబ సభ్యులు, బంధువులు గోరంట్ల పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసుల వైఫల్యం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని సిఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. టిడిపి వడ్డెర్ల సంఘం రాష్ట్ర నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులతో మాట్లాడారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వడ్డెర్లపై కర్రలతో దాడి చేస్తున్న చౌడిరెడ్డి అనుచరులు

గౌతం అదానికి భారీ షాక్..!

- అడిటర్‌గా వైదొలిగిన డెల్లాయిట్
- లావాదేవీల్లో విభేదాలు

న్యూఢిల్లీ : ప్రముఖ బిలియనీర్ గౌతం అదానీకి ఆడిటర్ డెల్లాయిట్ ఊహించని షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో ఆర్థిక లావాదేవీల్లో తేడాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ.. డెల్లాయిట్ హస్కిన్స్ అండ్ సెల్స్ సంస్థ ఆడిటర్‌గా వైదొలిగినట్లు శుక్రవారం బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఆర్థిక లావాదేవీల రికార్డింగ్‌లో తేడాలు రావడమే ఇందుకు కారణం. కొన్నేళ్లుగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ కొనసాగుతుంది. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవకతవకలు, మోసాలకు పాల్పడుతున్నదని గత జనవరిలో యూఎస్ షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ వైదొలుగుతుందని అనుమానాలు వ్యక్తం అవుతోన్నాయి. కొన్ని లావాదేవీల విషయంలో కంపెనీ యాజమాన్యంతో డెల్లాయిట్‌కు విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. 2017-18 నుంచి అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ కొనసాగుతుంది. గతేడాది 2021-22లో కొనసాగింపు ఒప్పందాన్ని కుదర్చుకుంది. వచ్చే ఐదేళ్లకు గాను ఆడిటర్‌గా నియమించుకుంది. అదాని పోర్ట్స్ స్థానిక చట్టాలకు లోబడి అదానీ కంపెనీలు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నాయన్న సంగతి ధృవీకరించుకోలేదని డెల్లాయిట్ హస్కిన్స్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ ఆరోపణాలపై విస్తృత దర్యాప్తు చేసిన డెలాయిట్ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఆడిటింగ్ సంస్థగా వైదొలగనున్నట్లు వచ్చే రెండు మూడు రోజుల్లో అధికారిక నిర్ణయం వెలువడొచ్చని అంచనా. డెలాయిట్ స్థానంలో బిడిఒ ఇండియా ఎల్ఎల్‌పిఎస్ సంస్థను ఆడిటర్‌గా నియమించుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ అంశంపై డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, బిడిఒ, అదాని పోర్ట్స్ కానీ అధికారికంగా స్పందించలేదు.

ఏథర్ నుంచి కొత్త 450ఎస్ స్కూటర్

బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఏథర్ కొత్తగా ఏథర్ 450ఎస్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీన్ని మూడు వేరియంట్లలో అందుబాటులోకి తెచ్చినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 115 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని తెలిపింది. 450ఎస్ ధరను రూ.1.29 లక్షలుగా నిర్ణయించింది. 115 కిలోమీటర్ల ప్రయాణించగల 450ఎక్స్ ధరను రూ.1.37 లక్షలుగా, 145 కిలోమీటర్ల రేంజ్ కలిగిన మరో వేరియంట్ ధరను రూ.1.44 లక్షలుగా ప్రకటించింది. దశలవారిగా స్కూటర్ల డెలివరీని ప్రారంభిస్తామని ఏథర్ ఎనర్జీ సిఇఒ తరుణ్ మెహతా తెలిపారు. ఓలాకు పోటీగా వీటిని ఆవిష్కరించినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

రుణాలు ప్రియం

- వడ్డీ రేట్లు పెంచిన పలు బ్యాంక్‌లు

న్యూఢిల్లీ : రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ పలు ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు నిర్ణయం తీసుకున్నాయి. ఆర్‌బిఐ రెపోరేటును యథాతథంగా కొనసాగించాలని గురువారం నాటి ఎంపిసి భేటీలో నిర్ణయించినప్పటికీ.. నిధుల ఆధారిత రుణ రేట్ల (ఎంసిఎల్‌ఆర్)ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచాలని మూడు బ్యాంక్‌లు భావించాయి. వీటిలో బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో సహా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉన్నాయి. ఏడాది కాలపరిమితి ఎంసిఎల్‌ఆర్‌ను 8.65 శాతం నుంచి 8.70 శాతానికి చేర్చినట్లు బిఒబి తెలిపింది. కెనరా బ్యాంక్ కూడా 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.70 శాతంగా నిర్ణయించింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 10 బేసిస్ పాయింట్లు పెంచి 8.50 శాతం నుంచి 8.60 శాతానికి చేర్చింది.

'బ్రాహ్మణి ' భూములు వెనక్కి...

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బ్రాహ్మణి స్టీల్స్ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను తిరిగి వెనక్కు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. బ్రాహ్మణీ స్టీల్స్‌కు బదులుగా కడప ఉక్కు కర్మాగారానికి వేరే ప్రాంతంలో భూములు కేటాయించాలని రాష్ట్ర పరిశ్రమల మౌలికాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు సన్నాహాలు ప్రారంభించింది. బ్రాహ్మణి స్టీల్స్‌కు ప్రత్యేక రైల్వే లైను, ఇతర అభివృద్ధి పనులకు కడప జిల్లాలోని సిరిగేపల్లి పెద్దందులూరు, సున్నపురాళ్లపల్లి గ్రామాల్లో 2008లో 88.21 ఎకరాలను కేటాయించారు. ఈ భూమి నుంచే ముద్దనూర్ నుంచి స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే లేన్ వేయాలని నిర్ణయించారు. తరువాత కాలంలో ఈ భూమిని ఎపిఐఐసికి అప్పగించారు. రైల్వే లేన్ కోసం ఏర్పాటుచేసిన భూములను ఇప్పటివరకు వినియోగించకపోవడం, ఆ భూములపై ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేకపోవడంతో వీటిని వెనక్కి తీసుకుంటున్నట్లు ఎపిఐఐసి తాజాగా ప్రకటించింది.

క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మూడు రోజుల పాటు జరగనున్న క్రెడాయి ప్రాపర్టీ షో-2023ను టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతి జిల్లా ఎయిర్ బైపాస్ రోడ్డులోని పిఎల్‌ఆర్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పుర ప్రజలే కాకుండా జిల్లా ప్రజానీకం ఈ ప్రాపర్టీ ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇళ్లు, అపార్టుమెంట్లు, డూప్లెక్స్ గృహాలు, విల్లాలు కొనుగోలు చేసుకునేవారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రాపర్టీ ఎక్స్‌పోలో బ్యాంకు రుణాలు ఇవ్వడం ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు. తిరుపతిలో తాము 18 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేశామని, దీనివల్ల క్రెడాయి సంస్థకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. క్రెడాయి సభ్యుల సూచన మేరకు తిరుపతిలో 22ఎ నిషేదిత భూములకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ప్రాపర్టీ షోలు నిర్వహించడం వల్ల గృహాలు కొనుగోలు చేసేవారికి ఎంతో ఊరట ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్ ఎస్‌కె బాబు, క్రెడాయి ఎపి చైర్మన్ రామారావు, తిరుపతి చైర్మన్ వి శ్రీనివాసులు, అధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు, కోశాధికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కిలో రూ.30

- మదనపల్లె మార్కెట్లో తగ్గిన టమాట

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లా మదనపల్లె మార్కెట్‌లో ఐదు రోజులుగా టమాట ధరలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం ఏ గ్రేడు టమాట కిలో రూ.30 నుంచి రూ.40, బి గ్రేడు రూ.21 నుంచి రూ.28 పలికింది. సగటున కిలో టమాట రూ.26 నుంచి 37 వరకు వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ యార్డు కార్యదర్శి అభిలాష్ తెలిపారు. గురువారం ఏ గ్రేడ్ కిలో టమోటా రూ.50 నుంచి రూ.64, బి గ్రేడ్ రూ.36 నుంచి రూ.48 పలికింది. గురువారం వరకు మార్కెట్‌కు 300 టన్నులు రాగా శుక్రవారం 400 టన్నులకుపైగా సరుకు వచ్చింది. కర్ణాటకలోని కోలార్ పరిధిలో టమాట దిగుబడులు పెరిగాయని, ఆ ప్రభావంతోనే తాజాగా ధరలు మరింత తగ్గుముఖం పట్టినట్లు అధికారులు వెల్లడించారు. అప్పుల ఊబిలో నుండి బయటపడుతున్న తరుణంలో ఇలా ఒక్కసారిగా రేట్లు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి నిలకడగా టమాట రేట్లు ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు. కాగా, గత నెలలో కిలో టమాట రికార్డు స్థాయిలో రూ.196 పలికిన విషయం తెలిసిందే.

నా భర్తపై తప్పుడు కేసులు పెట్టారు

ప్రజాశక్తి-కడప అర్బన్

అంగళ్లు ఘటనలో లేని తన భర్తపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమని, ఆ రోజు తాము హైదరాబాద్‌లో ఉన్నామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి భార్య మాధవి తెలిపారు. కడప జిల్లాలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పుంగనూరు, అంగళ్లు వద్ద జరిగిన రాళ్ల దాడి సంఘటనలో శ్రీనివాసరెడ్డి లేరని, ఈ నెల మూడున హైదరాబాద్ వెళ్లి ఏడో తేదీన తిరిగి వచ్చామని తెలిపారు. పోలీసులు అక్రమంగా కేసు పెట్టిన నేపథ్యంలో సిసి కెమెరా ఫుటేజీలు, ఇతర ఆధారాలతో ఈ ఘటనలో శ్రీనివాసరెడ్డి లేరని న్యాయస్థానంలో నిరూపిస్తామన్నారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి శ్రీనివాసరెడ్డి పోటీ చేయనున్నారని.. దీంతో వైసిపి ఎంపి అవినాష్‌కి ఓటమి భయం పట్టుకుందన్నారు. తన భర్త పేరును ఎఫ్ఐఆర్‌లో ఎ 11 చేర్చడం దారుణమన్నారు.

వైసిపి ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, అక్రమ కేసులు నమోదు చేసిన పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జిల్లాలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా భయపడబోమని తెలిపారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌టిసి పదోన్నతుల్లో పాతవిధానం

- ఎన్ఎంయు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో విద్యార్హతలకు సంబంధించిన అంశంలో పాత విధానాన్ని అమలు చేయాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ (ఎన్ఎంయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో 30ఏళ్ల సీనియారిటీ వున్న ఉద్యోగులకు పదోన్నతులలో అన్యాయం జరగకుండా పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

అణచివేస్తామని బెదిరించడానికే లైంగిక దాడులు

- మణిపూర్ ఘటనలపై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకుంటున్న హింసాకాండ, లైంగిక దాడులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఒక గ్రూపు ప్రజలకు అణిచివేస్తామనే బెదిరింపులు పంపడానికే దుండగులు లైంగిక దాడులను ఉపయోగిస్తారని తెలిపింది. ఇటువంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేసింది. బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, దగ్ధం చేసిన, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలతోపాటు మే 3 తర్వాత నుంచి మణిపూర్‌లో మహిళలపై జరిగిన లైంగిక దాడుల స్వభావంపైనా విచారణ జరపాలని ముగ్గురు మహిళా మాజీ న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన కమిటీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

'మహిళలపై లైంగిక నేరాలు, హింసాత్మక ఘటనలు ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్రత, గౌరవాన్ని ఇవి తీవ్రంగా ఉల్లంఘిస్తాయి' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. 'గుంపులో ఉండటం వల్ల శిక్ష నుంచి తప్పించుకోవచ్చని భావించి ఆకతాయిలు మహిళలపై హింసకు పాల్పడుతుంటారు. అల్లరిమూకలు ఎదుటి గ్రూపులకు అణచివేత సందేశాన్ని పంపేందుకు లైంగిక హింసను ఆయుధంగా చేసుకుంటారు. మహిళలపై అటువంటి దాడులు చేయడం అత్యంత దారుణం. ఇటువంటి వాటిని నివారించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే' అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ జె.బి.పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఆగస్టు 7న ఇచ్చిన ఈ తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చింది.

దర్యాప్తును పూర్తిచేయడానికి నిందితులు అవసరమని.. పోలీసులు నిందితులను త్వరితగతిన గుర్తించి, అరెస్టు చేయడం ఎంతో కీలకమని ధర్మాసనం పేర్కొంది. ఆలస్యమైతే ఆధారాలను లేకుండా చేయడం, సాక్షులను బెదిరించడం, అక్కడి నుంచి తప్పించుకుపోయే ప్రమాదం ఉందని తెలిపింది. ఇక ఇటువంటి హింసాకాండ. భారీ స్థాయిలో ఆస్తి నష్టానికి దారితీస్తుందని.. వాటికి అడ్డుకట్ట వేయడం చట్టబద్ధ పాలన బాధ్యతని అని స్పష్టం చేసింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా భరోసా కల్పించేందుకే ఇందులో జోక్యం చేసుకుంటున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

మణిపూర్‌లో బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, నాశనం చేసిన ఇళ్లు, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలను పర్యవేక్షించేందుకు ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ జడ్జిలతో కూడిన కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీకి జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వం వహిస్తుండగా.. బాంబే హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ శాలినీ పి.జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఆశా మేనన్ సభ్యులుగా ఉన్నారు.

విద్వేష ప్రసంగాలు ఆమోదయోగ్యం కాదు

- కేంద్రానికి సుప్రీం స్పష్టీకరణ
- కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విద్వేష ప్రసంగాల కేసులను పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడంపై కసరత్తు చేయాల్సిందిగా సుప్రీం కోర్టు శుక్రవారం కేంద్రాన్ని ఆదేశించింది. దేశవ్యాప్తంగా దారుణమైన రీతిలో సాగుతున్న విద్వేష ప్రసంగాలపై అణచివేత చర్యలు చేపట్టాలంటూ కేంద్రాన్ని ఆదేశించాలని జర్నలిస్టు షహీన్ అబ్దుల్లా తన పిటిషన్‌లో సుప్రీం కోర్టును అభ్యర్థించారు. హర్యానాతో సహ దేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న ర్యాలీల్లో ఒక కమ్యూనిటీకి చెందిన సభ్యులను చంపాల్సిందిగా, వారిని ఆర్థికంగా, సామాజికంగా బహిష్కరించాల్సిందిగా పిలుపిస్తున్నారని ఆ పిటిషన్ పేర్కొంది. గత వారం హర్యానాలో జరిగిన మత ఘర్షణల్లో ఆరుగురు మరణించారు. "కమ్యూనిటీల మధ్య సామరస్యత, సత్ప్రవర్తన వుండాలి. అన్ని కమ్యూనిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. విద్వేష ప్రసంగమనేది ఎవరికీ మంచిది కాదు, ఎవరూ దాన్ని ఆమోదించలేరు." అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టిలతో కూడిన బెంచ్ పేర్కొంది. ఆగస్టు 18కల్లా కమిటీ గురించి సమాధానం కావాలని కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం.నటరాజ్‌ను కోర్టు కోరింది.

విద్వేష ప్రసంగాలకు సంబంధించిన సమాచారాన్ని, వీడియోలతో సహా సేకరించి, నోడల్ అధికారులకు ఇవ్వాల్సిందిగా కూడా పిటిషనర్‌ను బెంచ్ కోరింది. ఎవరైనా సరే ఏ కమ్యూనిటీపైనైనా విద్వేష ప్రసంగాలు చేయకుండా చూడాల్సి వుందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు చర్యలు తీసుకోగలవని ఆశిస్తున్నట్లు తన పిటిషన్‌లో అబ్దుల్లా పేర్కొన్నారు. అలాగే ఎలాంటి భౌతిక హింస వుండకూడదని, ఆస్తులకు కూడా ఎలాంటి నష్టం వాటిల్లరాదని పేర్కొన్నారు. కమిటీని ఏర్పాటు చేయాలని పోలీసు చీఫ్‌కు సుప్రీం కోర్టు చెబుతుందని, ఆ కమిటీ వివిధ ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లలోని విద్వేష ప్రసంగాల ఫిర్యాదులను విచారిస్తుందని జస్టిస్ ఖన్నా చెప్పారు. దీనిపై తదుపరి విచారణ 18వ తేదీన జరగనుంది.

న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తున్నారు !

- ఇసిని నియంత్రించే చర్యలకు సిపిఎం ఖండన

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌ను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. సుప్రీంకోర్టు తీర్పులను వ్యతిరేకించడం ద్వారా న్యాయ వ్యవస్థకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బ తీస్తున్న తీరును నిరసించింది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర ఎన్నికల కమిషనర్లను నియమించాలని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. తాజాగా మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులో భారత ప్రధానన్యాయమూర్తి స్థానంలో ప్రధాని నియమించే కేంద్ర మంత్రిని ఉంటారని ప్రతిపాదించింది. అంటే కార్యనిర్వాహక వర్గ మెజారిటీ అభిప్రాయమే అమలౌతుంది. దీనివల్ల నిష్పాక్షితక, ఎన్నికల కమిషన్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు నాశనమవుతాయి. ప్రభుత్వ ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించేందుకు నిష్పాక్షికతతో వ్యవహరించే ఎన్నికల కమిషన్ వుండాలని భారత రాజ్యాంగం పేర్కొంటోందని సిపిఎం గుర్తు చేసింది.

ఢిల్లీ ప్రభుత్వ అధికారాలపై సుప్రీం కోర్టుకు చెందిన మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వ్యతిరేకించిన వెంటనే ప్రభుత్వం ఈ చర్యను తీసుకుంది. ఈ తీర్పును రద్దు చేస్తూ మొదటగా మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆ తర్వాత పార్లమెంట్ ఆ చర్యను చట్టబద్ధం చేసింది. ప్రభుత్వ పరిధికి లోబడకుండా స్వతంత్రంగా వుండే విభాగాలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపట్టిన చొరవలు పూర్తిగా హేయమైనవని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఎం పేర్కొంది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు నిబద్ధతతో పనిచేసే పార్టీలన్నీ ముందుకు వచ్చి ఈ బిల్లును ఓడించాలని పిలుపునిచ్చింది.

షా ఆరోపణలకు కౌంటర్

- మిజోరాం ఎంపీ మైక్ కట్
- రాజ్యసభ చర్చలో ఘటన

న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షకాల సమావేశాల్లో ప్రతిపక్షాలకే కాదు.. మిత్ర పక్షాల సభ్యులకూ తగిన గౌరవం దక్కటం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు, కౌంటర్లు వచ్చినా వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతున్నది. ఇందుకు రాజ్యసభలో చోటు చేసుకున్న ఒక ఘటనే నిదర్శనం. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే)లో భాగస్వామి అయిన మిజో నేషనల్ ఫ్రంట్ ఎం.పీ కె వన్‌లాల్వేనా రాజ్యసభలో మాట్లాడుతూ.. మణిపూర్‌లోని గిరిజనులను మయన్మారీలు అని పిలవడం తప్పు అని నొక్కిచెప్పడానికి ప్రయత్నించారు. అయితే, వెంటనే ఆయన మైక్ కట్ అయింది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో మయన్మార్ నుంచి వలసలను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల క్రితం ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై మిజోరాం నుంచి ఏకైక రాజ్యసభ ఎం.పీ అయిన వన్‌లాల్వేనా స్పందించటం.. ఆ తర్వాత మైక్ కట్ కావటం గమనార్హం. గురువారం రాజ్యసభలో ప్రతిపక్షాలు మణిపూర్‌లో పరిస్థితిపై రూల్ 167 (ప్రజా ప్రయోజనాల అంశంపై చర్చ) కింద చర్చకు డిమాండ్ చేశాయి. అయితే, రాజ్యసభ చైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖర్ మాత్రం కార్యకలాపాలను వాయిదా వేశారు. అలాగే, వన్‌లాల్వేనా ప్రసంగాన్ని రికార్డ్ చేయవద్దని ఆదేశించారు. ఇటు మిజో నేషనల్ ఫ్రంట్ ఎంపీకి ప్రతిపక్షాలు మద్దతు తెలిపాయి. మరికొందరు నినాదాలు చేస్తూ సభ వెల్‌లోకి వెళ్లారు.

మోడీపై నిప్పులు చెరిగిన నితీష్

పాట్నా: పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగ తీరుపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాను 'అహంకారి' అని మోడీ విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మీడియాను కూడా నియంత్రిస్తోందని, టివిల్లో ప్రతిపక్షాల గొంతులను వినిపించడానికి లేదా వార్తా పత్రికల్లో ప్రతిపక్షాల మాటలను ముద్రించడానికి కూడా అనుమతించడం లేదని ఆయన విమర్శించారు. మీడియాలో ప్రస్తుతం ఒక వైపు వార్తలు మాత్రమే వస్తున్నాయన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో బిజెపిని తుదముట్టిస్తామని నితీష్ కుమార్ ప్రకటించారు. 'బీహార్‌లో బిజెపికి అంతం తప్పదని వారు భయాందోళనల్లో ఉన్నారు. పాట్నా నుంచే ప్రతిపక్షాల ఐక్యత మొదలైంది. మా ఐక్యత వారికి ఇబ్బందిగా మారింది' అని నితీష్ అన్నారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇచ్చివుంటే మరింత అభివృద్ధి సాధించివుండేదని పునరుద్ఘాటించారు.

ఢిల్లీ పాఠశాలలో గ్యాస్ లీక్ !

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలోని ఇంద్రపురి ప్రాంతంలో ఒక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) పాఠశాలలో శుక్రవారం 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ లీక్ ఘటనే ఇందుకు కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే విషాహారం కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం అనంతరం కొద్ది సేపటికే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. స్పందించిన ఉపాధ్యాయులు వెంటనే వీరిని ఆసుపత్రికి తరలించారు.

మణిపూర్ సిఎంను తొలగించాలి

- గవర్నర్‌కు ఐద్వా ప్రతినిధి బృందం విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ ప్రజల కష్టాలు, కన్నీళ్లను తీర్చేందుకు తక్షణమే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్‌సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం గవర్నర్ అనసూయ ఉకేని కలిసి ఐద్వా ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన అనంతరం నేతలు గవర్నర్‌ను కలిశారు. మణిపూర్ రెండుగా చీలిపోయిందన్న భావన కలుగుతోందని వినతిపత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు కొనసాగుతున్నాయని, 100 రోజులకు పైగా శిబిరాల్లో ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి అసమర్థతే ఈ పరిస్థితికి కారణమని వినతిపత్రంలో పేర్కొన్నారు. గవర్నరును కలిసిన ఐద్వా బృందంలో బృందా కారత్, అధ్యక్షురాలు శ్రీమతి టీచర్, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, మణిపూర్ రాష్ట్ర అధ్యక్షురాలు సుందరి, కార్యదర్శి ఆశాబాలా ఉన్నారు.

బ్రిజ్ భూషణ్‌పై సాక్ష్యాధారాలు వున్నాయ్ !

- కోర్టుకు తెలిపిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ : మహిళా రెజర్లను లైంగికంగా వేధించిన కేసులో బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు అయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను విచారించడానికి తగినన్ని సాక్ష్యాధారాలు వున్నాయని ఢిల్లీ పోలీసులు శుక్రవారం మెట్రోపాలిటన్ కోర్టుకు తెలియచేశారు. సింగ్, సహ నిందితుడిపై ప్రాథమిక సాక్ష్యాధారాలు కలిగిన కేసు నమోదైందని, డబ్ల్యుఎఫ్ఐ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌ను సస్పెండ్ చేశామని నగర పోలీసులు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హర్‌జీత్ సింగ్ జస్పాల్‌కు తెలియచేశారు. నిందితులపై చార్జిషీట్లు దాఖలు చేశామని పోలీసుల తరపున వాదనలు వినిపిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ అతుల్ శ్రీవాస్తవ కోర్టుకు చెప్పారు. ఈ నెల 19న కోర్టు ఈ అంశంపై విచారణ జరపనుంది.

'అయోధ్య'లో అవకతవకలు

- కాంట్రాక్టర్లకు ప్రయోజనాలు
- నిబంధనలను పాటించకుండా పనులు అప్పగింత
- గుర్తించిన కాగ్ నివేదిక

న్యూఢిల్లీ: స్వదేశ్ దర్శన్ పథకం కింద కేంద్రం అయోధ్య అభివృద్ధి ప్రణాళిక అమలులో అవకతవకలు జరిగినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదించింది. అక్రమాలలో కాంట్రాక్టర్లకు ప్రయోజనాలు ఉన్నాయని ఒక ఆంగ్ల దినపత్రిక వివరించింది. కాగ్ జనవరి 2015 నుంచి మార్చి 2022 మధ్య స్వదేశ్ దర్శన్ స్కీమ్‌ను ఆడిట్ చేసింది. ఆడిట్ నివేదిక బుధవారం పార్లమెంటులో సమర్పించబడింది. అలాగే, ఆరు రాష్ట్రాల్లోని ఆరు ప్రాజెక్టులు లేదా సర్క్యూట్‌లలో కాంట్రాక్టర్లకు రూ. 19.73 కోట్ల అనధికారిక ప్రయోజనాలు చేకూర్చినట్లు నివేదిక పేర్కొనటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అయోధ్య ప్రాజెక్టుకు సంబంధించిన అనవసర ప్రయోజనాలపై కాగ్ నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాజకీయ నిర్మాణ్ నిగమ్ అమలు చేసే ఏజెన్సీ ద్వారా నిమగ్నమైన కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ధర రూ. 62.17 కోట్లలో ఐదు శాతం (రూ.3.11 కోట్లు) చొప్పున పనితీరు హామీని సమర్పించాల్సి ఉంటుంది. అయితే, కాంట్రాక్టర్ దాని రెన్యువల్ సమయంలో (సెప్టెంబర్ 2021) తక్కువ మొత్తంలో (అంటే రూ. 1.86 కోట్లు మాత్రమే) పనితీరు హామీని సమర్పించారు. ఇందుకు రికార్డులో ఎలాంటి కారణమూ చూపకపోవటం గమనార్హం. "అయోధ్యలోని గుప్తర్ ఘాట్ వద్ద పని 14 లాట్‌లుగా సమాన సైజులుగా విభజించబడింది. వివిధ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించబడ్డాయి. అయినప్పటికీ, కాంట్రాక్టర్లు అందించే ఆర్థిక బిడ్‌లు లేదా రేట్లను తులనాత్మక విశ్లేషణ చేయడంలో ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ (ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్) తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. అదే కాంట్రాక్టర్‌లకు ఒకే రకమైన పనులు, మంజూరైన ఖర్చులను అందజేసింది. రూ. 19.13 లక్షలను ఆదా చేయటంలో విఫలమైంది" అని పేర్కొన్నది. "ముగ్గురు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన తర్వాత వారి జీఎస్టీ రిజిస్ట్రేషన్లను రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా రద్దు చేసింది. అయితే, ఒక కాంట్రాక్టర్‌కు అతని జీఎస్టీ రిజిస్ట్రేషన్‌కు వ్యతిరేకంగా మొత్తం రూ. 19.57 లక్షలు సక్రమంగా చెల్లించబడ్డాయి. మిగిలిన ఇద్దరు కాంట్రాక్టర్ల విషయంలో చెల్లింపు పెండింగ్‌లో ఉన్నది" అని కాగ్ నివేదికను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల పత్రిక వివరించింది. అమలు చేయని పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించారని కాగ్ పేర్కొన్నది.

102వ రోజుకు చేరిన హాలీవుడ్ సమ్మె

లాస్ ఏంజిల్స్: మెరుగైన కాంట్రాక్టు షరతుల కోసం హాలీవుడ్‌లో రచయితలు, కళాకారులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి , 102 రోజులు పూర్తి చేసుకుంది. అయినా వారి డిమాండ్లు మాత్రం పరిష్కారం కాలేదు. మే 2న, హాలీవుడ్ స్క్రీన్ రైటర్స్, రైటర్స్ గిల్డ్ ఆఫ్ అమెరికా నాయకత్వంలో మెరుగైన కాంట్రాక్ట్ షరతులను కోరుతూ సమ్మెను ప్రారంభించారు. పెద్ద స్టూడియోలు రచయితలకు మంచి వేతనాలు చెల్లించాలని, వారి ఉద్యోగాలకు హాని కలిగించేలా కృత్రిమ మేధస్సును (ఎఐ)ని అతిగా ఉపయోగించకూడదని డిమాండ్ చేశారు. వార్నర్ బ్రదర్స్‌తో సహా పెద్ద స్టూడియోలు దీనిపై సానుకూలంగా స్పందించడానికి సిద్ధంగా లేవు.రచయితలకు సంఘీభావంగా నటీనటులు కూడా జూలై 14 నుంచి సమ్మెకు దిగడంతో హాలీవుడ్ స్తంభించింది. చిత్రీకరణ, రికార్డింగ్, పబ్లిసిటీ సహా ఏ కార్యక్రమంలోనూ ప్రముఖ తారలు పాల్గొనబోరని ప్రకటించారు. 1960 తర్వాత రెండు సంస్థలు కలిసి సమ్మెలో పాల్గొనడం ఇదే ప్రథమం.

మూడు కొత్త కోడ్‌లు

మొదటి పేజీ తరువాయి

తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయడానికి, ఛార్జిషీట్‌లను దాఖలు చేయడానికి , విచారణలను పూర్తి చేయడానికి కాల పరిమితులను విధించడం, అలాగే పరారీలో ఉన్న నేరస్థుల కోసం విచారణ నిర్వహించడం వంటి వాటిని కూడా అందిస్తుంది.

రాజద్రోహం స్థానంలో 'కఠినమైన' నిబంధనలు

దేశద్రోహ నిబంధనను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించిన అమిత్ షా దీనికి సంబంధించి తనదైన శైలిలో భాష్యం చెప్పారు. "బ్రిటిషర్లు తమ పాలనను కాపాడుకోవడానికి దేశద్రోహం (చట్టం) తీసుకొచ్చారు. దేశద్రోహాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు మేం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. ఇది ప్రజాస్వామ్యం, ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉంది' అని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 150 ని పరిశీలిస్తే , రాజదోహం అనే పదాన్ని తొలగించినప్పటికీ, చట్టం అలాగే ఉంది, అనేక విధాలుగా, జీవితకాలం లేదా ఏడేళ్ల జైలు శిక్ష విధించడం ద్వారా మరింత క్రూరంగా మార్చబడింది. జైలు శిక్ష , జరిమానా కూడా విధించబడుతుంది.

సెక్షన్ 150 భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత,సమగ్రతకు హాని కలిగించే చట్టాలను వివరిస్తుంది. అది ఇంకా ఇలా చెబుతోంది: "ఎవరైనా, ఉద్దేశపూర్వకంగా లేదా ఉద్దేశపూర్వకంగా, పదాలు, మాట్లాడినా లేదా రాసినా, లేదా సంకేతాల ద్వారా వ్యక్త పరిచినా, లేదా కనిపించే ప్రాతినిధ్యం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా లేదా ఆర్థిక మార్గాల ద్వారా సాయుధంగా ప్రయత్నించినా, తిరుగుబాటు చేసినా విధ్వంసక కార్యకలాపాలు, వేర్పాటువాద కార్యకలాపాల భావాలను ప్రోత్సహించినా లేదా భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత , సమగ్రతకు చేటు తెచ్చినా లేదా అటువంటి చర్యలో పాలుపంచుకున్నా జీవిత ఖైదు లేదా ఏడు సంవత్సరాల వరకు పొడిగించబడే జైలు శిక్ష విధించబడుతుంది మరియు జరిమానా కూడా విధించబడుతుంది. అని పేర్కొంది.

పోల్చి చూస్తే, బ్రిటిష్ కాలం నాటి రాజ ద్రోహ చట్టం (124 సెక్షన్ కింద) ఇలా పేర్కొంది: "మాటల ద్వారా, మాట్లాడిన లేదా వ్రాసిన, లేదా సంకేతాల ద్వారా, లేదా కనిపించే ప్రాతినిధ్యం ద్వారా, లేదా ద్వేషం లేదా ధిక్కారాన్ని తీసుకురావడానికి ప్రయత్నించడం లేదా ప్రేరేపించడం లేదా ప్రయత్నించడం భారతదేశంలో చట్టం ద్వారా స్థాపించబడిన ప్రభుత్వం పట్ల అసంతృప్తిని ప్రేరేపించడానికి, జీవితకాలం పాటు జైలు శిక్ష విధించబడుతుంది, దీనికి జరిమానా కూడా జోడించబడవచ్చు లేదా మూడు సంవత్సరాల వరకు పొడిగించబడే జైలు శిక్షతో పాటు జరిమానా విధించవచ్చు , లేదా జరిమానాతో సరిపెట్టవచ్చు."

దానికి ఇప్పుడు, "అసంతృప్తి" నమ్మకద్రోహం, శత్రుత్వం వంటి పదాలను కొత్త బిల్లుల్లో జోడించారు.

కొత్త చట్టంలోని సెక్షన్ 150 ప్రకారం వివరణ "అసంపూర్ణంగా ఉంది" అని సుప్రీం కోర్టులో న్యాయవాది , ఇండియన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వ్యవస్థాపకుడు అనాస్ తన్వీర్ ది వైర్‌తో మాట్లాడుతూ అన్నారు.

"ఇది రాజద్రోహాన్ని తొలగించినప్పటికీ, ఇది చాలా క్రూరమైన నిబంధన అని , కొత్త కోడ్ అసంపూర్తి వివరణలు అస్పష్టమైన పదాలు ఉన్నాయి. ఏదైనా చర్యకు వ్యతిరేకంగా నిరసనను నేరంగా పరిగణించే ప్రమాదముంది "అని ఆయన అన్నారు.

కొత్త నేరాలు, కఠినమైన శిక్షలు

ఇటీవలి సంవత్సరాలలో మూక దాడులకు సంబంధించి చట్టం లేకపోవడం వల్ల కొత్త చట్టంలో దీనిని పస్తావించినట్లు అమిత్ షా చెప్పారు. "గత ఏడేళ్లలో మూకదాడుల గురించి చాలా చెప్పబడింది. ఇప్పుడు ఈ నేరానికి ఏడేళ్ల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు లేదా మరణశిక్ష ఉంటుంది, "అని ఆయన చెప్పాడు. గ్యాంగ్ రేప్ కేసుల్లో శిక్షను పెంచామని, ఇప్పుడు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష కూడా పడే అవకాశం ఉందని హెూ మంత్రి తెలిపారు.

'18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు సంబంధించిన కేసులలో, ఉరిశిక్ష విధించబడుతుంది,' అని ఆయన చెప్పారు. దావూద్ ఇబ్రహీం వంటి పరారీలో ఉన్న నేరగాళ్లను ప్రస్తావిస్తూ, గైర్హాజరీలో విచారణ జరిపేందుకు నిబంధనలు రూపొందించామన్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న నేరస్థుల కేసులను ప్రస్తావిస్తూ, వారి శిక్షల ఉపశమనం ఇటీవల బీహార్‌లో కనిపించిన విధంగా వారిని "వదలబోము" అని షా అన్నారు (– బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎత్తుగడల కారణంగా ఆనంద్ మోహన్‌ను విడుదల చేయడాన్ని ప్రస్తావిస్తూ ..)

కొత్త బిల్లుల ముఖ్య లక్షణాలు

మూడు కొత్త బిల్లులు భారతీయ సమాజానికి సంబంధించి ముఖ్యమైన మార్పులను తీసుకువస్తాయని, వలస పాలనకు సంబంధించిన సూచనలను విరమించుకుంటాయని షా అన్నారు.

ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు, 2023 మునుపటి చట్టంలోని 356కి వ్యతిరేకంగా 511 నిబంధనలను కలిగి ఉంటుంది. "175 నిబంధనలలో మార్పులు ఉన్నాయి, 8 కొత్త నిబంధనలు జోడించబడ్డాయి . అలాగే 22 నిబంధనలు తొలగించబడ్డాయి" అని షా చెప్పారు.

భారతీయ సాక్ష్యా బిల్లు, 2023 భారతీయ సాక్ష్యాధారాల చట్టం స్థానంలో మునుపటి 166కి బదులుగా 170 నిబంధనలను కలిగి ఉంటుంది. "23 నిబంధనలు మార్చబడ్డాయి, ఒకటి జోడించబడింది , ఐదు తొలగించబడ్డాయి," అని ఆయ న చెప్పారు. షా చెప్పినదాని ప్రకారం, ఈ మూడు చట్టాలు వలసవాదానికి సంబంధించిన సూచనలతో నిండి ఉన్నాయి.

" గులామీ కి నిషాని (బానిసత్వం యొక్క చిహ్నాలు) కి సంబంధించిన మొత్తం 475 సూచనలు తొలగించబడ్డాయి," అని చెప్పారు.

సైనికుల బస్సుపై సాయుధుల కాల్పులు : 23 మంది మృతి

డమాస్కస్ : సిరియాలోని తూర్పు ప్రాంతంలో సైనికులను తీసుకెళుతున్న బస్సుపై సాయుధులు జరిపిన కాల్పుల్లో 20 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. డేర్ అజ్ జూర్ ప్రావిన్స్‌లో తూర్పు ప్రాంత మయాదీన్ పట్టణానికి సమీపంలో నిర్మానుష్యంగా వున్న రహదారిపై సాయుధులు కొందరు పొంచి వుండి కాల్పులు జరపడంతో ఈ దారుణం చోటు చేసుకుందని బ్రిటన్ కేంద్రంగా పనిచేసే సిరియా మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ అధిపతి రామి అబ్దుర్ రహమాన్ తెలిపారు. ఐఎస్ఐఎల్ సభ్యులే దాడికి పాల్పడివుండవచ్చునని పేర్కొన్నారు. అయితే ఈ వార్తలపై సిరియా సైన్యం లేదా ప్రభుత్వం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

BGR ENERGY

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: A-5 పన్నాంగడు ఇండస్ట్రియల్ ఎస్టేట్, రామాపురం పోస్ట్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524401
కార్పొరేట్ కార్యాలయం : 443, అన్నా సలై, టేనాంపేట్, చెన్నై 600018 ఫోన్ : +91 44 24301000, ఫ్యాక్స్ : +91 44 24364656
కార్పొరేట్ గుర్తింపు నెంబరు : L40106AP1985PLC005318 **ఈ-మెయిల్ :** compliance@bgrenegy.com **వెబ్‌సైట్ :** www.bgrcorp.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన వార్షికం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన వార్షికం
		30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)	30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	14495	27260	80627	14495	27260	80627
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(12234)	(11501)	(63519)	(12311)	(11583)	(64444)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(12234)	(11501)	(63519)	(12311)	(11583)	(64444)
4.	పన్ను తరువాత కాల వ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(9095)	(8796)	(47854)	(9172)	(8878)	(48780)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(9096)	(8820)	(47872)	(9173)	(8902)	(48798)
6.	ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/-చొప్పున)	7216	7216	7216	7216	7216	7216
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) 1. బేసిక్ : రూ.	(12.60)	(12.19)	(66.32)	(12.68)	(12.27)	(67.21)
	2. డైల్యూటెడ్: రూ.	(12.60)	(12.19)	(66.32)	(12.68)	(12.27)	(67.21)

గమనికలు:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 11 ఆగస్టు, 2023న నిర్వహించబడిన సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూరి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి వెబ్‌సైట్: www.nseindia.com మరియు www.bseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.bgrcorp.com నందు అందుబాటులో ఉంటాయి.

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ కొరకు

ప్రదేశం: చెన్నై
తేది: 11 ఆగస్టు, 2023

అర్జున్ గోవింద్ రఘుపతి
మేనేజింగ్ డైరెక్టర్

మీకోసం

ఫ్రిజ్‌లో మీగడ నిల్వ వుంచేటప్పుడు టీ స్పూన్ పంచదార కలిపితే తాజాగా ఉంటుంది.

జీవన సౌరభం

ఆశావాది తనకు వచ్చిన ఆపదలో అవకాశాలను వెతుక్కుంటే.. నిరాశావాది తనకొచ్చిన అవకాశాల్లో ఆపదలు వెతుక్కుంటాడు.

JEEVANA జీవన the family

కృతజ్ఞత

రామాపురమను పల్లెన
రాముడనే పేరుండిన
షావుకారు ఒకడు కలడు
వ్యాపారపు వ్యాపకమున

గుర్రమొకటి పెంచెనతడు
శునకమునూ సాకెనతడు
పంజరాన అందమైన
చిలుకనొకటి ఉంచెనతడు

గుర్రమెక్కి దర్జాగా
ప్రయాణాలు చేయునుగా
షావుగారు గారి ఘనత
మారుమోగుతుండెనుగా

దొంగలెవరు రాకుండ
కుక్క కాపలా ఉండ
చిలుక ముద్దు పలుకులతో
గారాలను పోతుండ

కాలమలా కదలిపోయె
గుర్రమేమొ ముసలిదాయె
బరువు మోయలేకుండిన
ఆ గుర్రం భారమాయె

షావుకారు యోచించెను
తిండి దండగని తలచెను
దూరంగా విడిచిపెట్టి
దానిని వదిలించుకొనెను

ఎంత సేవ చేసినది?
ఎన్నిసార్లు మోసినది?
షావుకారు కృతఘ్నతకి
నేడు బాధ పడుతున్నది

శునకము కన్నీరు కార్చె
చిలుక కుక్కని ఓదార్చె
తగిన తరుణమొస్తుందని
అవి రెండూ బాధకోర్చె

ఒకనాడా షావుకారు
కుప్పకూలిపోయినాడు
గుండెపోటు, ఆసుపత్రి
పట్నంలోనె అన్నారు

ఆ వేసవి మధ్యాహ్నము
బండ్లు లేని ఆ సమయము
కడబట్టిన ప్రాణాలను
పోగొట్టుకొను ప్రమాదము

కుక్క పరుగు లంకించెను
ముసలి గుర్రమును పిలిచెను
వీపుపైన అతడెక్కగ
పట్నం వరకూ మోసెను

షావుకారు బతికిపోయె
సిగ్గుతోడ చితికిపోయె
గుర్రాన్నే హత్తుకొనగ
కన్నీరే ధారలాయె

గుర్రం ముసలయ్యిందని
బరువు లాగలేకుందని
వదలరాదు స్వార్థంతో
మేత దండగౌతుందని

- గుడిపూడి రాధికారాణి
94949 42583

moon		j	o	w	t	r	a
boat		m	c	d	q	c	r
crab		o	r	e	b	l	i
deer		o	a	e	o	o	a
cloud		n	b	r	a	u	h
chair		s	v	o	t	d	c

కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని పదాలు ఇచ్చాం. వాటికి ఎదురుగా ఉన్న బాక్సులో నిలువు, అడ్డం వరుసలలో అవి కలిసిపోయాయి. వాటిని మీరు కనిపెట్టండి చూద్దాం..

నేను గీసిన బొమ్మ

- దేవులపల్లి శ్రీ వర్ష
నంగునూర్,
సిద్దిపేట జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కౌమార ప్రాయం .. అనేక మార్పుల మయం

బాల్యాన్ని దాటి యవ్వనంలోకి ప్రవేశించే వారధి కౌమార ప్రాయం. ఇది పిల్లల జీవితంలో కీలకమైనది. ప్రత్యేకమైనది కూడా! ఈ దశలో పిల్లల్లో శారీరకంగా, మానసికంగా అనేక మార్పులు వేగంగా సంభవిస్తాయి. పిల్లలు తమ మాట వినటం లేదనే ఫిర్యాదులు కూడా ఈ దశలోనే ఎక్కువగా వినిపిస్తాయి. ఈ వయస్సులో పిల్లలకు తల్లిదండ్రులు మరింత దగ్గరగా ఉండాలి. వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, అవసరమైన గైడెన్స్ ఇస్తుండాలి.

కౌమార (టీనేజి) దశలో బాలబాలికల్లో శరీరంలోనూ, మానసికంగా వచ్చే బాహ్య, అంతర్గత మార్పులు ఇట్టే తెలిసిపోతాయి. అబ్బాయిలూ, అమ్మాయిల్లోనూ సొంత ఆలోచనలు, అభిప్రాయాలు, ఆకర్షణ వంటివి మొదలవుతాయి. తమను అందరూ గుర్తించాలనే తపన పెరుగుతుంది. అందంపై ఆసక్తి మొదలవుతుంది. ఇతరులతో పోల్చుకోవడం కూడా పెరుగుతుంది. ఇంట్లో వాళ్లు అర్థం చేసుకోలేదనో, స్నేహితులు పట్టించుకోవటం లేదనో తమలో తామే కుమిలిపోతుంటారు. కొందరు చిన్న చిన్న విషయాలకు ఎక్కువగా స్పందిస్తారు. దేనిని ఎంతవరకూ తీసుకోవాలో తెలియక గందరగోళానికి గురవుతారు. తక్కువ మార్కులు వచ్చినా, తక్కువగా చూడబడినా ఆత్మన్యూనతకు గురవుతారు. ఇలాంటప్పుడే తల్లిదండ్రులు మరింత దగ్గరగా ఉండాలి. స్నేహితుల మాదిరిగా వ్యవహరించాలి. పిల్లల నుంచి అన్ని విషయాలూ మాట్లాడుతూ తగిన గైడెన్స్ ఇవ్వాలి. కుటుంబ సభ్యులు టీనేజ్ పిల్లల ప్రవర్తన, కదలికలను ఒకింత కనిపెట్టి ఉండటం మంచిదని మానసిక వైద్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు చెబుతున్నారు.

కౌమార దశలో ఒత్తిళ్లు అధికం

కౌమార దశ (టీనేజ్) శారీరకంగా తలెత్తే సమస్యలు సమర్థంగా ఎదుర్కొనేందుకు తగిన నైపుణ్యాలు అలవర్చుకోవడం ఎంతో అవసరం. బలాలు, బలహీనతలు, ఇష్టాయిష్టాలు, శక్తి సామర్థ్యాలను గుర్తించడం, తమను తాము కొత్తగా ఆవిష్కృతం చేసుకునేలా 'జీవన నైపుణ్య విద్య' దోహదపడుతుందని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. కొత్త పరిస్థితుల్ని ఎదుర్కొనే దశలో పిల్లలను అప్రమత్తం చేయాల్సి వుంటుంది.

ఈ దశలో వేగంగా జరిగే శారీరక, మానసిక, భావోద్వేగ, మేథోపరమైన మార్పులు కమపద్ధతిలో జరుగుతాయి. వాటిని అర్థం చేసుకోవటానికి, తదనుగుణంగా నడవటానికి ఇళ్లల్లో, విద్యాలయాల్లో అవగాహన కల్పించాలి.

అప్రమత్తత చాలు... ఆందోళన వద్దు

12 – 17 సంవత్సరాల మధ్యలో పిల్లల్లో శారీరకంగా అనేక మార్పులు వస్తుంటాయి. అమ్మాయిలూ, అబ్బాయిల్లో టీనేజ్‌లో వచ్చే మార్పులపై ఆందోళన అవసరం లేదు. ఆడపిల్లల్లో వచ్చే మార్పులపై ప్రధానంగా తల్లి చర్చించాలి. తినే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు వంటివి తీసుకోవటం ద్వారా హార్మోన్ల ఉత్పత్తి సక్రమంగా జరుగుతుంది. పిల్లలకు స్కూళ్లల్లో టీనేజ్ సమస్యలపై అవగాహన కల్పించాలి. తద్వారా వారు భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవచ్చో తెలుసుకుంటారు. ఈ దశలో ఏర్పర్చే అవగాహన, అప్రమత్తత భవిష్యత్తుకు పునాది అవుతుంది.

-డాక్టర్ సిహెచ్.ఉదయ్‌కుమార్
పొందూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, శ్రీకాకుళం జిల్లా.

భావోద్వేగాల నియంత్రణ ముఖ్యం

కౌమార దశలో బాల బాలికలు భావోద్వేగపరమైన మార్పుల్ని, పెల్లుబుకుతున్న లైంగిక స్పందనల్ని అర్థం చేసుకోవాలి. ప్రమతత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలి. శారీరక మార్పులు భావోద్వేగపరమైన ఒత్తిడిని కలగజేస్తాయి. చిరాకు, భయం, ఆందోళన, స్థిమితం లేకపోవడం తదితర లక్షణాలు కనపడతాయి. చిన్న చిన్న విషయాలకు, అప్రధానమైన అంశాలకు భావోద్వేగపరంగా చలించిపోవడం ఈ వయసు వారి లక్షణం. ఫ్యాషన్ దుస్తులు, మ్యాచింగ్ నగలు, బొట్లు, గాజులు, జోళ్ళు, పువ్వులు, సెంట్లు, శిరోజాలంకరణ పట్ల మోజు పెరుగుతుంది. తల్లిదండ్రుల్ని ఎదిరించి మాట్లాడడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వారి మాటను లెక్కచెయ్యకపోవడం జరుగుతుంది. చదువుమీద శ్రద్ధాసక్తులు తగ్గి, కొంతమంది దురలవాట్లకు లోనయ్యే ప్రమాదం వుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు అవగాహన కల్పిస్తే భావోద్వేగాలను నియంత్రించుకునేలా అవగాహన కల్పించొచ్చు.

- డాక్టర్ ఎం శ్రీనివాసరావు
ఐటిడిఎ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ
యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా.

అల్లంతో ఆరోగ్యానికి మేలు

అల్లం ఆరోగ్య దోహదకారి. జీర్ణశక్తిని పెంచుతుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. ఉదయాన్ని టీలో కలుపుకుని తింటే అనారోగ్యం దరిచేరదు. పచ్చిది నమిలి తిన్నా, తేనెతో కలిపి తిన్నా, జ్యూస్‌లా చేసుకుని తాగినా మంచిదే!

రోగ నిరోధకశక్తి : వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజూ అల్లాన్ని ఏదొక రూపంలో తీసుకుంటే అందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

బరువు నియంత్రణ : మారుతున్న జీవనశైలితో బయట దొరికే ఫుడ్‌ను తీసుకుంటుండటంతో చాలామంది బరువు సమస్యతో బాధపడుతున్నారు. అల్లం ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియ సమయంలో బర్న్ చేసే కేలరీల సంఖ్యను మెరుగుపర్చటానికి సహాయపడుతుంది.

మధుమేహ నివారిణి : మధుమేహం ఉన్నవారు తప్పకుండా అల్లం తీసుకోవాలి. రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుందని ఇటీవల ఓ సర్వే పేర్కొంది. మధుమేహం రోగుల్లో ఇన్సులిన్ వ్యవస్థ మెరుగుపడేందుకు ఉపయోగపడుతుంది.

నొప్పికి మందు : వ్యాయామం వల్ల కలిగే కండరాల నొప్పిని తగ్గించడంలో అల్లం ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే ఇది వెంటనే ఫలితాన్ని చూపించదు. నెమ్మదిగా ఉపశమనం కలిగిస్తుంది.

జలుబు, దగ్గుకు ఉపశమనం: ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లు దగ్గు, జలుబు, గొంతు నొప్పి నుంచి త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడతాయి.

అజీర్ణ సమస్యలకు చెక్ : కడుపు ఖాళీ కావడానికి అల్లం బాగా పనిచేస్తుంది. దీర్ఘకాలిక అజీర్ణ సమస్యలను ఎదుర్కొంటున్నవారికి అల్లం చాలా మంచిది. కడుపులో ఏర్పడే నొప్పులను ఇది తగ్గిస్తుంది.

హిమాలయాల్లో రజనీ

రజనీకాంత్ ప్రధాన పాత్రలో తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన తాజా చిత్రం 'జైలర్' ఇటీవల విడుదలైంది. తన సినిమాల విడుదలకు ముందు రజినీ హిమాలయ యాత్రకు వెళతాడన్న సంగతి తెలిసిందే. అయితే కరోనా వల్ల గత నాలుగు సంవత్సరాలు హిమాలయాలకు దూరంగా ఉన్న రజనీ 'జైలర్' విడుదలకు ముందు హిమాలయాలకు వెళ్లారు. అక్కడ తన స్నేహితులతో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సమంతకు అరుదైన గౌరవం

ఏడాది పాటు సినిమాల నుండి విరామం తీసుకున్న సమంతకు తాజాగా ఓ అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్‌లో జరుగుతున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సమంత పాల్గొనబోతోందని తెలుస్తోంది. ఈ వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్‌లో సమంతతో పాటు రవికిషన్, జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌లకు కూడా ఆహ్వానం అందిందని సమాచారం. గతంలో ఈ కార్యక్రమానికి అభిషేక్ బచ్చన్ రానా, అల్లు అర్జున్, అర్జున్ రాంపాల్, సన్నీ డియోల్, రవీనా టాండన్, తమన్నా హాజరయ్యారు.

'అర్జున్ రెడ్డి' సంగీత దర్శకుడితో 'స్పిరిట్'

ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రం నుండి తాజాగా ఓ అప్‌డేట్ బయటికొచ్చింది. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించనున్న ఈ సినిమాకి 'అర్జున్ రెడ్డి' సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది. పోలీస్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్‌గా నటించబోతున్నారు.

'తాలి'కి సుస్మితానే ఎందుకంటే..

'సుస్మితాసేన్ లాంటి నటిని ప్రధాన పాత్రలో తీసుకుంటే ఇది కోట్లాదిమంది ప్రేక్షకులకు రీచ్ అవుతుంది. ఒక ట్రాన్స్‌జెండర్‌ను ఇందులో నటిగా చూపిస్తే ఇది డాక్యుమెంటరీ అవుతుంది. కేవలం కొంతమందికే రీచ్ అవుతుంది. అలా జరిగితే వీలైనంత ఎక్కువమందికి ఈ కథను చెప్పాలనే మా కోరిక నెరవేరదు' అని 'తాలి' వెబ్‌సిరీస్ దర్శక, నిర్మాతలు తెలిపారు. త్వరలో విడుదల కానున్న ఈ వెబ్ సిరీస్‌లో సుస్మిత ట్రాన్స్‌జెండర్ పాత్రలో నటించారు. ట్రాన్స్‌జెండర్ శ్రీగౌరి సావంత్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కుతోన్న ఈ సిరీస్‌లో ఆ వర్గానికి చెందిన వారిని కాకుండా సుస్మితను ఎంచుకోవడంపై పలువురు విమర్శలు చేశారు. సోషల్‌మీడియా వేదికగా ప్రశ్నించారు. నెటిజన్ల నుంచి వస్తోన్న విమర్శలపై సిరీస్ నిర్మాతలు కార్తిక్, అర్జున్ పైవిధంగా స్పందించారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం పోరాటం చేసిన శ్రీగౌరి సావంత్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ సిరీస్ తెరకెక్కించారు. జాతీయ అవార్డు గ్రహీత రవి జాదవ్ దీనికి దర్శకత్వం వహించారు. ఆగస్టు 15 నుంచి జియో సినిమా ఓటీటీ వేదికగా ఇది ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు మంచి ఆదరణ సొంతం చేసుకున్నాయి.

జయప్రదకు ఆరు నెలలు జైలు శిక్ష

సినీ నటి, మాజీ ఎంపీ జయప్రదకు చెన్నై కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. చెన్నైకి చెందిన రామ్ కుమార్, రాజబాబుతో కలిసి గతంలో జయప్రద అన్నారోడ్డులో ఓ సినిమా థియేటర్‌ను నడిపించారు. ఈ సినిమా థియేటర్‌లో పనిచేసే కార్మికులు నుండి వసూలు చేసిన ఇఎస్ఐ మొత్తాన్ని చెల్లించలేదని కార్మిక భీమా కార్పొరేషన్ కోర్టులో పిటీషన్ వేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. జయప్రదతో పాటుగా మరో ముగ్గురికి ఎగ్మోర్ కోర్టు ఆర్నెళ్ల జైలు శిక్ష విధిస్తూ.. ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున జరిమానా వేసింది.

నటన ఒక భాషకే పరిమితం కాదు : శ్రియా పిల్గావ్కర్



'ప్రేమ, సమకాలీన సంబంధాలు మీ గతంతో సంబంధం వున్నట్లుగా వుండే ఇతివృత్తం ఇది. దీనికి సార్వత్రిక ప్రాధాన్యత ఉంటుంది. భారతదేశంలో ఈ ప్లే మేము ఎక్కడ, ఎప్పుడు ప్రదర్శించినా ప్రేక్షకుల నుండి మాకు అమితమైన ఆదరణ, ప్రేమ లభించింది, ఇప్పుడు ఇది తెలుగులోకి డబ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రేక్షకులు దీని గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవటానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని 'ఇంటర్నల్ అఫైర్స్'లో నటించిన శ్రియా పిల్గావ్కర్ అన్నారు. ఈ సిరీస్ ఇప్పుడు జీ థియేటర్ టెలిప్లేలో తెలుగులో ప్రసారం కాబోతుంది.

అధార్ ఖురానా దర్శకత్వం వహించిన ఈ టెలిప్లే ఇంకా 'ఎయిర్‌టెల్ థియేటర్', 'డిష్ టీవీ' 'రంగ్‌మంచ్ యాక్టివ్ అండ్ 2హెచ్ రంగ్‌మంచ్ యాక్టివ్'లో ప్రసారం అవుతుంది. ఈ సందర్భంగా శ్రియ పై విధంగా మాట్లాడారు. ఆమె ఇంకా ఇలా అంటున్నారు.. 'మరిన్ని నాటకాలు ఇదే విధంగా డబ్ చేయాలి. 'ఇంటర్నల్ అఫైర్స్' అనేక భాషలలో డబ్ చేయబడుతుందని నేను ఆశిస్తున్నాను. ఒక కళాకారిణిగా, నా పని వీలైనంత ఎక్కువ మందికి చేరాలని కోరుకుంటున్నాను'.

స్పెయిన్ సంచలనం

- నెదర్లాండ్స్‌పై గెలుపుతో తొలిసారి సెమీస్‌కు
- జపాన్‌కు స్వీడన్ ఝలక్
- ఫిఫా మహిళల ప్రపంచకప్

సిడ్నీ: ఫిఫా మహిళల ప్రపంచకప్ సెమీఫైనల్లోకి స్పెయిన్, స్వీడన్ జట్లు దూసుకెళ్లాయి. శుక్రవారం ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో స్వీడన్ జట్టు 2–1గోల్స్ తేడాతో జపాన్‌పై, స్పెయిన్ జట్టు 2–1తోనే నెదర్లాండ్స్‌పై విజయం సాధించాయి. స్పెయిన్–నెదర్లాండ్స్ జట్ల మధ్య ఉదయం జరిగిన తొలి క్వార్టర్స్‌లో ఈ మ్యాచ్‌లో తొలి రెండు అర్ధభాగాల సమయం ముగిసేసరికి ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. దీంతో 30నిమిషాల అదనపు సమయానికి కేటాయించగా.. స్పెయిన్ తరఫున తొలిగోల్‌ను లా–రోజా చేసింది. ఈ టోర్నమెంట్‌లో రోజా ప్రాతినిధ్యం వహించిన తొలి మ్యాచ్ ఇదే. రెండో గోల్‌ను టీనేజర్ సల్మా పరారుల్లే చేసింది. ఇక రెండో క్వార్టర్‌ఫైనల్లో స్వీడన్ తొలి అర్ధభాగం 32వ ని.లో అమంద గోల్ చేయడంతో ఆ జట్టు 1–0 ఆధిక్యతలో నిలిచింది. రెండో అర్ధభాగం 51వ ని.లో ఫుకా నగోన్స్ పెనాల్టీని గోల్‌గా మలచడంతో స్వీడన్ జట్టు 2–0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ ముగియడానికి కొద్ది నిమిషాల ముందు(86వ ని.) జపాన్ జట్టు ఒక గోల్ చేసింది. దీంతో స్వీడన్ జట్టు 5వసారి ఫిఫా ప్రపంచకప్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. జపాన్ ప్లేయర్స్ 11సార్లు కొట్టిన గోల్ టార్గెట్ షాట్‌లను స్వీడన్ గోల్‌కీపర్ అద్భుతంగా నిలువరించి స్వీడన్ గెలుపులో ముఖ్యపాత్ర పోషించింది. ఇక స్వీడన్ జట్టు 2003 ఫిఫా ప్రపంచకప్ రన్నరప్ కాగా.. మరో మూడుసార్లు మూడోస్థానంలో నిలిచింది. సెమీస్‌ను చేరే క్రమంలో స్వీడన్ జట్టు నాకౌట్ దశలో డిఫెండింగ్ ఛాంపియన్ అమెరికాను, గ్రూప్ దశలో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. ఇక జపాన్ జట్టు 4–0తో స్పెయిన్‌ను చిత్తుచేసి నాకౌట్‌కు చేరింది. జపాన్ జట్టు 2011లో తొలిసారి ఫిఫా ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్నా.. ఈసారి క్వార్టర్‌ఫైనల్లోని నిష్క్రమించింది. సెమీస్‌లో స్పెయిన్ జట్టు స్వీడన్‌తో తలపడనుంది.

ఫిఫా మహిళల ప్రపంచకప్‌లో నేడు..
ఆస్ట్రేలియా × ఫ్రాన్స్(మ.12.30గం॥లకు)
ఇంగ్లండ్ × కొలంబియా(సా.4.00గం॥లకు)

అదే జోరు కొనసాగించాలి..!

నేడు వెస్టిండీస్‌తో నాల్గో టి20 • రాత్రి 8.00గం॥ల నుంచి

ఫ్లోరిడా: నిర్ణయాత్మక మూడో టి20లో నెగ్గిన టీమిండియా సిరీస్ రేసులో నిలవాలంటే శనివారం జరిగే నాల్గో టి20లోనూ గెలవాల్సి ఉంది. ఫ్లోరిడా వేదికగా ఇరుజట్ల మధ్య జరిగే నాల్గో టి20లో టీమిండియా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సమం చేయాలని హార్దిక్ సేన భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా పలు మార్పులతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. వరుసగా విఫలమౌతున్న ఓపెనర్ శుబ్‌మన్ గిల్‌పై వేటు వేయాలని జట్టు మెనెజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అతడి స్థానంలో మూడో టి20లో బెంచ్‌కే పరిమితమైన ఇషాన్ కిషన్‌ను తిరిగి మళ్లీ జట్టులోకి తీసుకురావాలని కెప్టెన్ హార్దిక్ పాండ్యా, కోచ్ రాహుల్ ద్రవిడ్ యోచిస్తున్నారు. శుభ్‌మన్ మూడు మ్యాచుల్లో కేవలం 19పరుగులు మాత్రమే చేశాడు. ఇక ఫ్లోరిడా మైదానం ఫాస్ట్‌బౌలర్లకు అనుకూలం. ఈ క్రమంలో అదనపు పేసర్‌తో టీమిండియా ఆడాలని భావిస్తే.. స్పిన్నర్ చాహల్ స్థానంలో పేసర్ అవేష్ ఖాన్‌కు తుది జట్టు దక్కే అవకాశముంది. యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌ను కొనసాగించే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు ఈ వేదికపై 14మ్యాచ్‌లు జరగ్గా.. తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు 11సందర్భాల్లో విజయం సాధించాయి.

భారత జట్టు(అంచనా): హార్దిక్(కెప్టెన్), ఇషాన్, జైస్వాల్, సూర్యకుమార్, తిలక్ వర్మ, సంజు శాంసన్(వికెట్ కీపర్), అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, చాహల్/ఆవేశ్ ఖాన్, ముఖేష్ కుమార్.

ఫైనల్‌కు భారత హాకీజట్టు

టైటిల్‌కై మలేషియాతో ఢీ • ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

చెన్నై: ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ ఫైనల్లోకి భారతజట్టు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో భారతజట్టు 5–0గోల్స్ తేడాతో జపాన్‌ను చిత్తు చేసింది. రాధాకృష్ణన్ స్టేడియంలో జరిగిన సెమీస్‌లో తొలి క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. రెండో క్వార్టర్ 19వ ని.లో హార్దిక్–సుమిత్ బంతిని నిలువరిస్తూ.. ఆకాశ్‌దీప్‌కు గోల్‌పోస్టువద్ద బంతిని అందిచడంలో భారత్ 1–0 ఆధిక్యతలో నిలిచింది. 23వ ని.లో పెనాల్టీని హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలచడంతో భారత్ 2–0 ఆధిక్యతలో నిలిచింది. ఇక రెండో క్వార్టర్ ముగియడానికి కొద్ది సెకన్ల ముందు 30వ ని.లో మన్‌దీప్ సింగ్ మరో గోల్ చేశాడు. మూడో క్వార్టర్ 39వ ని.లో సుమిత్, నాల్గో క్వార్టర్ 51వ ని.లో సెల్వమ్ ఒక్కో గోల్ చేయడంతో భారత్ తిరుగులేని 5–0తో విజయం సాధించింది. లీగ్ దశలో భారతజట్టు జపాన్‌తో మ్యాచ్‌ను 1–1తో డ్రా చేసుకున్నా.. ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించడం విశేషం. మరో సెమీస్‌లో మలేషియా జట్టు 6–2గోల్స్ తేడాతో కొరియాను చిత్తుచేసింది. తొలి క్వార్టర్‌ముగిసే సరికి ఇరుజట్లు 2–2గోల్స్‌తో సమంగా ఉన్నాయి. 2వ క్వార్టర్‌లో మలేషియా రెండు, నాల్గో క్వార్టర్‌లో మరో రెండు గోల్స్ చేసి మలేషియా జట్టు విజయం సాధించింది. శనివారం జరిగే టైటిల్‌కు భారత్–మలేషియా జట్లు, 3వ స్థానానికి కొరియా–జపాన్ జట్లు తలపడనున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68